Published from Vijayawada RNI NO:APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



హనుమంత వాహనంపై శ్రీరామావతారం లో భక్తులకు కటాక్షం

విజయవాడ | సంపుటి:14 | సంచిక:37 | శుక్రవారం | జూన్ 13, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-
Vijayawada | Vol.No.14 | Issue No.37 | Friday | 13 June 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



-అహ్మదాబాద్‌లో కూలిన ఎయిరిండియా విమానం..విమానంలో ఉన్న వారందరూ మృతి
-విమానంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాని

# కుప్పకూలిన విమానం.. 242 మంది మృతి

-అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానానికి ప్రమాదం
-లండన్‌కు బయల్దేరుతుండగా టేకాఫ్‌లో అవాంతరం
-చెట్టును ఢీకొని కూలినట్లు


ప్రాథమిక సమాచారం
-విమానంలో 242 మందికి పైగా ప్రయాణికులు
-మేఘాని నగర్ ఘోడాసర్ క్యాంప్ ప్రాంతంలో

దుర్ఘటన
-చరిత్రలో బోయింగ్ 787 విమానానికి ఇదే తొలి ప్రమాదం

అహ్మదాబాద్:గురువారం మధ్యాహ్నం అహ్మదాబాద్ విమానాశ్రయం సమీపంలో జరిగిన ఘోర విమాన ప్రమాదం దేశ వ్యాప్తంగా విషాదాన్ని మిగిల్చింది. లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన వెంటనే కూలిపోయింది. ఈ దుర్ఘట నలో కనీసం 242 మంది ప్రాణాలు కోల్పోయారని ఒక్కరు కూడా బతకలేదని పోలీసులు తెలిపారు. మధ్యాహ్నం 1.17 గంటలకు బయలుదేరిన ఈ విమా నంలో మొత్తం 232 మంది ప్రయాణికులు మరియు 10 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో 169 మంది భారతీయులు, 53 మంది బ్రిటిష్ జాతీయులు, 7 మంది పోర్చుగీస్ మరియు ఒక కెనడియన్ ప్రయాణికుడు ఉన్నారు. అహ్మదా బాద్ లోని మేఘ నినగర్ ప్రాంతానికి సమీపంలోని ధార్పూర్ నుంచి దట్టమైన పొగ ఆకాశాన్ని కమ్మే సింది. సంఘటనా స్థలానికి అగ్నిమాపక దళాలు చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. అత్యవసర ప్రతిస్పందన బృందాలు కూడా సమీక రించబడ్డాయి. గుజరాత్‌లోని అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన విమానం కొన్ని సెకన్ల వ్యవధిలోనే కూలిపోయింది. మధ్యాహ్నం 1.39గంటలకు టేకాఫ్ తీసుకున్న పైలట్లు కొద్దిసేపటికే ఏటీసీకి "మేడే" కాల్ చేసినట్లు సమాచారం. ఏటీసీ తిరిగి సంప్రదించడానికి యత్నించగా అప్పటికే ఘోరం జరిగిపోయింది.

**అహ్మదాబాద్ నుండి లండన్ వెళ్తున్న విమానంలో ఉన్నవారందరూ ఈ ప్రమాదంలో మరణించారని పోలీసులు తెలిపారు. విమానంలో మొత్తం 242 మంది ఉండగా వీరిలో 232 మంది ప్రయాణికులు, 10 మంది సిబ్బంది ఉన్నారు. వీరిలో 53 మంది విదేశీయులు ఉన్నారు.**





-గత ప్రభుత్వం కంటే 24.65 లక్షల మందికి అదనంగా ఇస్తున్నాం
-రూ.10,091 కోట్లు ఖర్చు...ఇందులో రూ.1,346 కోట్లు పాఠశాలల అభివృద్ధికి వినియోగిస్తాం
-కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా కీలక హామీ అమలు చేస్తున్నాం
-సుపరిపాలనలో మొదటి అడుగు వేశాం
-రౌడీ మూకతో పొదిలి వెళ్లి జగన్ రౌడీయిజం చేశారు

-రాక్షసుల మాదిరి రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు కుట్రలు చేస్తున్నారు
-ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా బుద్ధి రాలేదు
-నా మంచి తనమే ఇప్పటిదాకా చూశారు... అల్లర్లకు పాల్పడితే ఇక ఉపేక్షించను
-మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

# 67 లక్షల మంది విద్యార్థులకు 'తల్లికి వందనం'

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:- 'ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా అందరికీ తల్లికి వందనం అమలు చేస్తామని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన మాటను నేడు నిలబెట్టుకున్నాం. నేటితో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా హామీని అమలు చేస్తున్నాం. సూపర్ సిక్స్ హామీల్లో ఈ పథకం కీలకమైంది. 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ.10,091 కోట్లు తల్లికి వందనం పథకం కింద ఖర్చు చేస్తున్నాం. ఇందులో రూ.1,346 కోట్లు పాఠశాలల అభివృద్ధికి ఖర్చు చేస్తాం. తల్లికి వందనం పథకం.. అమ్మఒడి పథకానికి మధ్య చాలా వ్యత్యాసం ఉంది. గత ప్రభు త్వం కేవలం 42,61,965 మంది విద్యార్థులకు అమ్మఒడి ఇచ్చారు... మా ప్రభుత్వం 67,27,164 మంది విద్యా లకు ఇస్తోంది. అంటే గత ప్రభుత్వం కంటే 24,65,199 మందికి అదనంగా పథకం వర్తింపచేశాం. గత ప్రభుత్వం రూ.5,540 కోట్లు ఇవ్వగా... మేం రూ.8,745 కోట్లు జమ చేస్తున్నాం. వారికంటే రూ.3,205 కోట్లు అదనంగా ఇస్తున్నాం.' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు.

మిగతా 2లో

## కృష్ణంరాజుకు జూన్ 26 వరకు రిమాండ్ విధించిన మంగళగిరి కోర్టు

సాక్షి టీవీ లైవ్ షోలో అమరావతి మహిళలను కించపరిచే వ్యాఖ్యలు
ఇప్పటికే రిమాండ్ లో ఉన్న కొమ్మినేని శ్రీనివాసరావు



ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి రాజధాని అమరావతి మహిళల ఆత్మగౌరవాన్ని కించపరిచేలా తీవ్ర వ్యాఖ్యలు చేశారన్న ఆరోపణలు ఎదుర్కొంటున్న పాత్రికేయుడు వీవీఆర్ కృష్ణంరాజుకు మంగళగిరి కోర్టు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్ విధించింది. ఈ మధ్యాహ్నం ఆయనను కోర్టులో హాజరుపరచగా, ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయమూర్తి ఈ నెల 26వ తేదీ వరకు రిమాండ్ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో కృష్ణంరాజును గుంటూరు జిల్లా జైలుకు తరలించారు.సాక్షి టీవీ ఛానల్‌లో ఈ నెల 6వ తేదీన ప్రసారమైన 'కేఎస్ఆర్ లైవ్ షో' అనే చర్చా కార్యక్రమంలో వీవీఆర్ కృష్ణంరాజు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా అమరావతి మహిళల గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమయ్యాయి. అమరావతి వేశ్యల రాజధాని అన్నారు. ఆ వ్యాఖ్యలు మహిళల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా, అత్యంత హేయంగా ఉన్నా యంటూ రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర నిరసనలు వ్యక్తమ య్యాయి. పలు పోలీస్ స్టేషన్లలో ఆయనపై ఫిర్యాదులు కూడా అందాయి.

ఈ క్రమంలో, అమరావతి జేఏసీ దళిత నాయకురాలు కంభంపాటి శిరీష ఇచ్చిన ఫిర్యాదు మేరకు తుళ్లూరు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో కృష్ణంరాజును ప్రధాన నిందితుడిగా (ఏ1) పేర్కొన్నారు. కాగా, ఇదే కేసులో రెండో నిందితుడిగా (ఏ2) ఉన్న సాక్షి టీవీ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావు ఇప్పటికే అరెస్ట్ అయి రిమాండ్‌లో ఉన్న విషయం విదితమే. తాజా పరిణామంతో ఈ కేసులో ఇద్దరు పాత్రికేయులు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నట్లయింది. ఈ ఘటన మీడియా వర్గాల్లోనూ, రాజకీయ వర్గాల్లోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది.



## మెడికల్ కాలేజీ హాస్టల్‌లోకి దూసుకెళ్ళిన విమానం

అనేక మంది విద్యార్థులకు గాయాలు

అహ్మదాబాద్:అహ్మదాబాద్‌లో ఎయిర్ ఇండియా విమానం AI-171, టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే కుప్పకూలింది. ఈ దుర్ఘటనతో సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేశారు. విమానం నేరుగా ఇంటర్న్ డాక్టర్లు నివసిస్తున్న ఓ రెసిడెన్షియల్ హాస్టల్‌పై పడటంతో భారీ అగ్నిప్రమాదం సంభవించి, ఆ ప్రాంతమంతా భీతావహంగా మారింది. టేకాఫ్ అయిన కొద్దిసేపటికే, విమానం రెక్క మేఘాని నగర్ సమీపంలోని బహుళ అంతస్తుల ఇంటర్న్ డాక్టర్ల హాస్టల్ భవనంలోని మూడు, నాలుగు మరియు ఐదో అంతస్తులను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనతో భారీగామంటలు చెలరేగాయి. యాభై మందికి పైగా ఉంటున్న హాస్టల్ భవనాన్ని అగ్నికీలలు చుట్టుముట్టాయి. ఇందులో యువ వైద్య ఇంటర్న్‌లు, వారి కుటుంబ సభ్యులు కూడా ఉన్నారు. మంటల తీవ్రతకు కొందరు లోపలే చిక్కుకుపోగా, మరికొందరు ప్రాణాలు కాపాడుకునేందుకు పై అంతస్తుల నుంచి కిందకు దూకేశారు.

మిగతా 2లో





## 'మాటలకందని ఘోర విషాదం' విమాన ప్రమాదంపై ముర్ము, మోదీ, రాహుల్

న్యూఢిల్లీ:గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ఘోర ప్రమాదంతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది క్షణాలకే కుప్పకూలిన ఘటనపై రాష్ట్ర పతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారితోపాటు పలువురు ప్రపంచాధినేతలు కూడా స్పందించారు.

మాటలు రావట్లేదు: ముర్ము

అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదం గురించి తెలిసి తీవ్రంగా కలత చెందినట్లు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము తెలిపారు. "ఇది హృదయ విదారకర ఘటన. దీనిపై మాటలు రావట్లేదు. ఈ క్లిష్ట సమయంలో దేశం బాధితులకు తోడుగా నిలుస్తుంది" అని ముర్ము హామీ ఇచ్చారు.



## కూలిన ఎయిరిండియా విమానంలో గుజరాత్ మాజీ సీఎం

అహ్మదాబాద్:అహ్మదాబాద్ లో జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటన యావత్ దేశాన్ని కన్నీటి పర్యాంతం చేస్తోంది. దేశవ్యాప్తంగా ఈ ఘటన తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ విమానంలో 242 మంది ప్రయాణికులు ఉన్నారు. అంతేకాదు ఈ విమాన ప్రమాద ఘటనలో 242 మంది మరణించడం బాధాకరం. విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి మృతి చెందారు.అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపాని మరణించినట్టు నిర్ధారించారు అధికారులు. ఇక ఈ విమాన ప్రమాద ఘటనపై అనేక రకాల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

## అహ్మదాబాద్ లో విమానం కూలిపోయిందన్న వార్త విని షాక్ కు గురయ్యాను: మంత్రి నారా లోకేశ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

సత్వర సహాయక చర్యలు, సమగ్ర దర్యాప్తు జరపాలని అధికారులకు విజ్ఞప్తి అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిర్ ఇండియా బోయింగ్ డ్రీమ్‌లైనర్ విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే మేఘానీ నగర్ సమీపంలో కుప్పకూలిన ఘటన దేశవ్యాప్తంగా షాక్ కు గురిచేసింది. దీనిపై ఏపీ మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో స్పందించారు. ఈ విమాన దుర్ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి, తీవ్ర విచారానికి గురిచేసిందని తెలిపారు. ఈ దురదృష్టకర సంఘటన పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు."అహ్మదాబాద్ నుంచి లండన్ వెళుతున్న ఎయిర్ ఇండియా విమానం టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలకే కూలిపోయిందన్న వార్త విని షాక్ కు గురయ్యాను.

మిగతా 2లో

ప్రజాభూమి

## అహ్మదాబాద్ లో విమానం కూలిపోయిందన్న వార్త విని షాక్ కు గురయ్యాను


మొదటిపేజీ తరువాయి

242 మంది ప్రయాణికులతో వెళుతున్న విమానం మేఘానీ నగర్ సమీపంలో కూలిపోవడం అత్యంత విషాదకరం" అని తెలిపారు."బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. ఈ విపత్తులో ప్రభావితమైన ప్రతి ఒక్కరి కోసం ప్రార్థిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటున్నాను" అని లోకేశ్ పేర్కొన్నారు.

అధికారులు తక్షణమే స్పందించి, వేగంగా సహాయక చర్యలు చేపట్టాలని, బాధితులకు అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా, ఈ దుర్ఘటనకు గల కారణాలపై సమగ్రమైన దర్యాప్తు జరిపి, వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కోరుతున్నట్లు నారా లోకేశ్ స్పష్టం చేశారు.

# సంపాదకీయం

## విమాన ప్రమాదానికి ముందు 'మేడే ' అని ఎందుకు అంటారు, దాని అర్థం ఏంటి?





అహ్మదాబాద్ నుండి లండన్ వెళ్తున్న ఎయిరిండియా విమానం ఘోర ప్రమాదానికి గురయ్యింది. టేకాఫ్ అయిన కొన్ని క్షణాల్లో విమానం కూలిపోయింది, ప్రమాదం సమయంలో విమానంలో సుమారుగా 230 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే ప్రమాదానికి కొన్ని క్షణాల ముందు పైలట్లు మేడే కాల్ ఏసీటీకి అందించారు. ఇంతకీ మేడే మేడే అంటే ఏంటి? ప్రమాద సమయంలో పైలట్లు చెప్పిన ఆ మాటలకు అర్థం ఏంటో తెలుసు కుందాం! విమానంలో ఏదైనా ప్రమాదం పొంచి ఉన్నట్లు భావించినా, లేదా మరేదైనా ఎమర్జెన్సీ అవసరం వచ్చినా పైలట్లు మేడే కాల్ చేస్తారు. "మేడే మేడే మేడే "అంటూ పైలట్లూ ఏటీసీకి సమాచారాన్ని చేరవేస్తారు. మేడే అనే పదం తొలిసారిగా 1920లో ఫ్రెడిక్ స్టాన్లీ మాక్‌ఫోర్డ్ అనే వ్యక్తి ఉపయోగించారు. ఇతను లండన్‌లోని ఓ రేడియో ఆఫీసులోపనిచేసే వ్యక్తి. ఫ్రెంచి పదమైన m'aider ("సహాయం చేయండి") అనే పదానికి బదులుగా, ఛానెల్ ట్రాఫిక్‌లో సులభంగా అర్థమయ్యేలా "Mayday (మేడే) " అనే పదాన్ని చెప్పాడు. ఆ తర్వాత 1923 నుండి ఈ పదాన్ని పైలట్లు ఇంటర్నేషనల్ రేడియో కమ్యూనికేషన్‌లో ఉపయోగిస్తున్నారు. SOS పదంతో పాటు దీనిని 1927లో అధికారికంగా అందరూ ఉపయోగించడం ప్రారంభించారు.

మేడే కాల్ ఎలా పని చేస్తుంది

"మేడే, మేడే, మేడే" అని మూడు సార్లు పైలట్ చెప్పగానే, ప్రమాదం పొంచి ఉంది...వెంటనే సహాయం అవసరం అనే విషయం ఎటీసీ(ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్) సిబ్బందికి అర్థమవుతుంది.

# 'మాటలకందని ఘోర విషాదం'

## ప్రపంచ నేతల ప్రగాఢ సానుభూతి

మొదటిపేజీ తరువాయి

అహ్మదాబాద్‌లో జరిగిన విషాదం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని ప్రధాని మోదీ తెలిపారు. "ఈ హృదయ విదారక ఘటన మాటలకందని విషాదం. ఈ విపత్కర సమయంలో బాధిత కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. సహాయక చర్యలపై మంత్రులు, సంబంధిత అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నా" అంటూ ప్రధాని మోదీ పోస్ట్ పెట్టారు.

'కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలి'

"విమాన ప్రమాదం వార్త వినగానే హృదయం ముక్కలైంది. బాధిత కుటుంబాల ఆవేదన వర్ణణాతీతం. ఈ క్లిష్ట సమయంలో ప్రతి క్షణం, ప్రతి క్షణం విలువైనదే. సహాయక చర్యలు వేగంగా జరగాలి. క్షేత్రస్థాయిలో ఎలాంటి సాయం చేయడానికైనా కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండాలి" అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు.

ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర భాయ్ పటేల్‌తో మాట్లాడి పరిస్థితిని సమీక్షించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. విమాన ప్రమాదంలో అనేక మంది మృతిచెందారనే వార్త తనను తీవ్ర ఆవేదనకు గురిచేసిందని కేంద్ర వైద్యశాఖ మంత్రి, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా పేర్కొన్నారు. క్షతగాత్రులకు అందుతున్న సేవల గురించి గుజరాత్ వైద్యశాఖ మంత్రిని అడిగి తెలుసుకున్నానని ఎక్స్‌లో పోస్టు చేశారు. సహాయక చర్యల్లో పాల్గొనాలని బీజేపీ కార్యకర్తలను కోరారు.

విమాన ప్రమాద ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఎక్స్‌లో పోస్టు చేశారు. ఈ విషాద సమయంలో బాధిత కుటుంబాలకు ఆ దేవుడు ధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు. విమాన ప్రమాద గురించి తెలుసుకొని షాక్‌కు గురయ్యానని విదేశాంగ మంత్రి జైశంకర్ తెలిపారు.

ప్రపంచ నేతల ప్రగాఢ సానుభూతి

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్: అహ్మదాబాద్‌లో జరిగిన ప్రయాణికుల విమాన ప్రమాదం పట్ల రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ మేరకు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధానమంత్రి నరేంద్ర మోదీలకు ఆయన ఒక సంతాప సందేశం పంపారు. "అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటనపై మా ప్రగాఢ సానుభూతిని స్వీకరించండి. ఈ దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు, ఆప్తులకు మా ప్రగాఢ సానుభూతిని, మద్దతును తెలియజేయండి. అలాగే, ఈ విపత్తులో గాయపడిన వారందరూ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నాను," అని పుతిన్ తన సందేశంలో పేర్కొన్నారు.

ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్ స్కీ: ఈ విషాదకర ప్రమాదంపై ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్ స్కీ తన ప్రగాఢ సంతాపం తెలిపారు. "భారత్‌లో ప్రయాణికుల విమానం కూలిపోయిన భయంకరమైన వార్త. ఈ విషాదకరమైన రోజున ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, యావత్ భారత ప్రజలకు నా ప్రగాఢ సంతాపం. భారత్, యూకే, పోర్చుగల్, కెనడాలోని బాధితుల బంధువులు, ఆత్మీయులందరితో మా ఆలోచనలు ఉన్నాయి. ఈ విషాదకరమైన రోజున మీ దిగ్భ్రాంతిని, దుఃఖాన్ని మేము పంచుకుంటున్నాము. వీలైనన్ని ఎక్కువ ప్రాణాలు కాపాడబడాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని మేమందరం ప్రార్థిస్తున్నాము," అని జెలెన్ స్కీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు: ఈ ఘటనపై మాల్దీవుల అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు తీవ్ర దుఃఖాన్ని వ్యక్తం చేస్తూ, భారత ప్రభుత్వానికి, ప్రజలకు తమ సంఘీభావాన్ని తెలిపారు. "అహ్మదాబాద్ సమీపంలో ఎయిర్ ఇండియా విమానం ఏఐ171 కూలిపోవడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను. ఈ క్లిష్ట సమయంలో మాల్దీవుల ప్రభుత్వం, ప్రజలు భారత ప్రజలకు, ప్రభుత్వానికి అండగా నిలుస్తారు," అని ముయిజ్జు ఎక్స్ (పూర్వపు ట్విట్టర్) వేదికగా పోస్ట్ చేశారు.

యూరోపియన్ యూనియన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్: భారత్‌లో జరిగిన ఈ "హృదయ విదారక వార్త" దిగ్భ్రాంతి కలిగించిందని యూరోపియన్ యూనియన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్ డెర్ లేయెన్ పేర్కొన్నారు.

"ఈ భయంకరమైన నష్టానికి దుఃఖిస్తున్న కుటుంబాలకు, ఆత్మీయులకు నా ప్రగాఢ సానుభూతి. మీ బాధను మేము పంచుకుంటున్నాము. ప్రియమైన నరేంద్ర మోదీ, ఈ దుఃఖ సమయంలో యూరప్ మీకు, భారత ప్రజలకు సంఘీభావంగా నిలుస్తుంది" అని ఆమె అన్నారు.

మాల్దీవుల విదేశాంగ మంత్రి అబ్దుల్లా ఖలీల్ సోషల్ మీడియా ద్వారా ఈ విషాదకర విమాన ప్రమాదంపై సంతాపం తెలిపారు. "ఎయిర్ ఇండియా విమానం కూలిపోవడం నన్ను తీవ్రంగా కలచివేసింది.

ఈ విధ్వంసకర ఘటన ద్వారా ప్రభావితమైన కుటుంబాలకు, ఆత్మీయులకు మా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను. గాయపడిన వారితో పాటు, సహాయక చర్యల్లో అవిశ్రాంతంగా పనిచేస్తున్న సిబ్బందితో సహా ప్రభావితమైన వారందరి కోసం మా ప్రార్థనలు," అని ఖలీల్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి గిడియాన్ సార్ ఈ ఘటనపై విచారం వ్యక్తం చేస్తూ భారత ప్రజలకు తన Gedanken (ఆలోచనలు) పంపారు. "భారత్‌లోని అహ్మదాబాద్‌లో ఇటీవల జరిగిన విమాన ప్రమాదం గురించి విని తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాను. ఈ భయంకరమైన ఘటన తర్వాత మా హృదయాలు భారత ప్రజలతో ఉన్నాయి," అని సార్ ఎక్స్‌లో తెలిపారు.

భారత్‌లోని చైనా రాయబారి జు ఫీహాంగ్ కూడా ఈ విషాదకర విమాన ప్రమాదంలో ప్రభావితమైన వారందరికీ సంఘీభావం తెలిపారు. "అహ్మదాబాద్‌లో జరిగిన ఘోర విమాన ప్రమాదం తీవ్ర విచారాన్ని కలిగించింది. ప్రయాణికులు, వారి కుటుంబ సభ్యుల పట్ల మా హృదయాలు ద్రవిస్తున్నాయి. ఈ క్లిష్ట సమయంలో ప్రభావితమైన వారందరికీ మేము సంఘీభావంగా నిలుస్తాము," అని జు ఫీహాంగ్ ఎక్స్‌లో పేర్కొన్నారు.

అజర్‌బైజాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ కూడా ఈ ప్రమాదంలో ప్రభావితమైన ప్రజలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థించింది. "భారత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన విషాదకర విమాన ప్రమాదం మమ్మల్ని తీవ్రంగా కలచివేసింది. ప్రభావితమైన వారి కుటుంబాలకు, ఆత్మీయులకు మా సంతాపం తెలియజేస్తున్నాము. రాబోయే రోజుల్లో వారికి ధైర్యం, స్వస్థత చేకూరాలని ఆశిస్తున్నాము," అని మంత్రిత్వ శాఖ ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

భారత్‌లోని అమెరికా మిషన్ తరపున, యూఎస్ ఛార్జ్ డి'అఫైర్స్ జోర్గాన్ ఆండ్రూస్ ఈ భయంకరమైన విషాదం పట్ల విచారం వ్యక్తం చేస్తూ, ప్రభావిత కుటుంబాలకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. "భారత్‌లోని యూఎస్ మిషన్ తరపున, అహ్మదాబాద్‌లో జరిగిన విషాదకర విమాన ప్రమాదం పట్ల మేము తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నాము. ఈ భయంకరమైన విషాదం ద్వారా ప్రభావితమైన కుటుంబాలకు మా హృదయపూర్వక సంతాపం, ఆలోచనలు. ఈ దుఃఖ సమయంలో మేము భారత్‌కు అండగా నిలుస్తాము," అని యూఎస్ ఎంబసీ ఇన్ ఇండియా ఎక్స్‌లో పోస్ట్ చేసింది.

బ్రిటన్ విదేశాంగ మంత్రి డేవిడ్ లామీ కూడా ఈ విమాన ప్రమాదం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, ప్రభావితమైన వారికి సంతాపం తెలిపారు. "భారత్‌లోని అహ్మదాబాద్‌లో జరిగిన విధ్వంసకర విమాన ప్రమాద వార్త తీవ్ర విచారాన్ని కలిగించింది. ప్రభావితమైన వారందరి గురించి నా ఆలోచనలు ఉన్నాయి. వాస్తవాలను తక్షణమే నిర్ధారించడానికి, మద్దతు అందించడానికి యూకే భారతీయ అధికారులతో కలిసి పనిచేస్తోంది," అని లామీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

బ్రిటన్ కన్జర్వేటివ్ పార్టీ ఎంపీ ప్రీతి పటేల్, ప్రభావితమైన బ్రిటిష్ కుటుంబాలకు మద్దతు ఇవ్వడానికి భారతీయ అధికారులతో కలిసి పనిచేయాలని యూకే ప్రభుత్వాన్ని కోరారు.

"అహ్మదాబాద్‌లో జరిగిన విమాన ప్రమాదంలో ప్రభావితమైన ప్రతిఒక్కరితో, ఘటనా స్థలంలో ఉన్న అత్యవసర సేవల సిబ్బందితో నా ఆలోచనలు, ప్రార్థనలు ఉన్నాయి. ఇది విమానంలో ఉన్నవారి కుటుంబాలకు ఆందోళన కలిగించే సమయం. తదుపరి సమాచారం అందుబాటులోకి వచ్చినప్పుడు, ప్రభావితమైన బ్రిటిష్ కుటుంబాలకు మద్దతు ఇవ్వడానికి భారతీయ అధికారులతో కలిసి పనిచేస్తున్నట్లు ప్రభుత్వం నిర్ధారించుకోవాలి," అని పటేల్ అన్నారు.

## 67 లక్షల మంది విద్యార్థులకు 'తల్లికి వందనం'

మొదటిపేజీ తరువాయి

1వ తరగతి, ఇంటర్ ఫస్ట్ ఇయర్ విద్యార్థులను కూడా పరిగణలోకి తీసుకున్నామని, స్కూలు అడ్మిషన్లు కాగానే వారికి కూడా డబ్బులు వేస్తామని వివరించారు. తల్లి లేని పిల్లలుంటే తండ్రి, సంరక్షులకు, అనాథ పిల్లలుంటే జిల్లా కలెక్టర్ నిర్దేశించిన వారికి నగదు జమ చేస్తామన్నారు. ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలలలో చదివే 76 వేల మందికి కూడా పథకాన్ని వర్తింపజేస్తున్నట్లు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పారదర్శకత కోసం లబ్ధిదారుల జాబితాను గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రదర్శిస్తామని చెప్పారు. సాంకేతిక సమస్యలతో ఎవరికైనా ఇబ్బంది కలిగితే దరఖాస్తు చేసుకున్న వెంటనే పరిష్కరిస్తామని అన్నారు. దీనికోసం ఈ నెల 26 వరకు సమయం ఇస్తున్నామని, 30న తుది జాబితా ప్రకటిస్తామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా గురువారం ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. బలహీన వర్గాలకే అధిక లబ్ధి '67.27 లక్షల మంది విద్యార్థుల్లో 29.82 లక్షల మంది బీసీలు, 11.76 లక్షల మంది ఎస్సీలు, 4.26 లక్షల మంది ఎస్టీలు, 66.50 వేల మంది మైనార్టీలు, 8.44 లక్షల మంది ఈడబ్ల్యూసీ విద్యార్థులు ఉన్నారు. జనాభా సమతుల్యతలో భాగంగా ఇదొక ముందడుగు. ఒక కుటుంబంలో ఒక్క బిడ్డ ఉన్న విద్యార్థులు 18,55,760 మంది, ఒక కుటుంబంలో ఇద్దరు బిడ్డలు ఉన్న విద్యార్థులు 29,10,644 మంది ఉన్నారు. ఒక కుటుంబంలో ముగ్గురు బిడ్డలు ఉన్న విద్యార్థులు 6,32,052 మంది ఉన్నారు. నలుగురు పిల్లలున్న తల్లులు 80,212 మంది ఉన్నారు. దక్షణ భారతదేశమంతా జనాభా తగ్గుతోంది. ఒకప్పుడు ఇద్దరు పిల్లలకంటే ఎక్కువమంది ఉంటే స్థానిక సంస్థల్లో పోటీకి అనర్హులుగా ప్రకటించాం. ఇప్పుడు ఇద్దరు పిల్లల కంటే తక్కువుంటే పోటీకి అనర్హులుగా చేయాల్సి వస్తుంది.' అని సీఎం చంద్రబాబు అన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు'అభివృద్ధి, సంక్షేమం ఎన్డీఏకు రెండు కళ్ల లాంటివి. సంపద సృష్టించి, ఆదాయాన్ని పెంచి దాన్ని అభివృద్ధికి, సంక్షేమానికి ఖర్చు చేస్తామని చెప్పాం. మాటల్లో చెప్పడం కాకుండా చేతల్లో చేసి చూపించాం. విధ్వంసమైన రాష్ట్రాన్ని ఎలా బాగు చేస్తారని ఎంతోమంది అడిగారు. కష్టాలు వచ్చినప్పుడు కాడి పడేయడం కాదని అందరికీ స్పష్టంగా చెప్పాను. ఈ నెల 20న అన్నదాత సుఖీభవ'అన్నదాతా సుఖీభవ కింద రైతులకు ఏడాదిలో కేంద్రం ఇచ్చే ఆరు వేలతో కలిపి మూడు విడతల్లో మొత్తం రూ. 20 వేలు ఖాతాల్లో వేస్తాం. ఈ పథకం కూడా ఈనెల 20న అమలు చేస్తాం. గత ప్రభుత్వం రైతులకు ఇచ్చింది కేవలం రూ.7,500 మాత్రమే. వాళ్లకు మాకు వ్యత్యాసం రూ.6,500. దీపం పథకం కింద ఆడబిడ్డలకు ఉచితంగా మూడు సిలిండర్లు ఇస్తున్నాం. మత్స్యకారుల సేవలో లక్షా 29 వేల 178 మందికి రూ.259 కోట్లు జమ చేశాం. గత ప్రభుత్వం లక్షా 9వేల 231 మందికి రూ.109 కోట్లే ఇచ్చింది. మన ప్రభుత్వం 19 వేల 947 మందికి అదనంగా ఇచ్చి రూ.150 కోట్లు ఎక్కువ ఖర్చు చేశాం. పింఛన్లు కింద గత పాలకులు ఏడాదికి రూ.21, 631 కోట్లు ఖర్చు చేస్తే, కూటమి ప్రభుత్వం రూ.34 వేల కోట్లు ఇచ్చింది. రూ.12,370 కోట్లు అధికంగా ఖర్చు చేస్తున్నాం. బటన్ నొక్కామని గొప్పలు చెప్పిన వారికి మేం అందించే సంక్షేమ కార్యక్రమాలు అర్థం కావాలి. వాలంటీర్లు లేకపోతే పింఛను ఎలా ఇస్తారని విమర్శించారు. ఒకటో తేదీనే గౌరవప్రదంగా ఇంటికెళ్లి పింఛను అందిస్తున్నాము. దేశంలో ఎక్కడైనా ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్ ఇస్తున్నారా? సుపరిపాలనలో మొదటి అడుగు'గత ఐదేళ్లూ రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశారు. అభివృద్ధి జాడ లేదు. మద్య నిషేధం గురించి మాట్లాడేవారు ఆదాయాన్ని 25 ఏళ్లకు తాకట్టు పెట్టి అప్పులు తెచ్చారు. తహసీల్దార్ కార్యాలయాలు సైతం తాకట్టు పెట్టారు. ఉద్యోగులకు సకాలంలో జీతాలు లేవు. రిటైర్డ్ ఉద్యగులకు సరిగా పెన్షన్లు ఇవ్వలేదు. అవన్నీ మా ప్రభుత్వం పరిష్కరించింది. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 204 అన్నా క్యాంటీన్ల ద్వారా 4 కోట్ల భోజనాలు అందించాం. 21 ఆలయాల్లో నిత్యాన్నదానానికి శ్రీకారం చుడుతున్నాం. 20 లక్షల మంది యువతకు ఉద్యోగాలు ఇస్తాం. ఇప్పటికే రూ.9.50 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నాం. వీటి ద్వారా 8.50 లక్షల మందికి ఉద్యోగాలు రానున్నాయి. లోకేష్ చైర్మన్‌గా ఎంప్లాయిమెంట్ జనరేషన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ కార్యక్రమానికి వర్కవుట్ చేస్తున్నారు. నిరుద్యోగ భృతి పథకం అమలుపైనా కసరత్తు చేస్తున్నాం. ఆడబిడ్డ నిధి పథకానికి పీ4కు లింక్ చేస్తాం. ఇబ్బందుల్ని అధిగమిస్తున్నాం. రోజులో ఒక గంటపాటైనా ఆర్థికశాఖపై సమీక్షిస్తున్నాను. పేదల్లో అత్యంత నిరుపేదలున్నారు. ఆర్థిక అసమానతలు తొలగించి పేదరికం నిర్మూలిస్తాం. ప్రజలందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందించాలన్నది ఎన్డీఏ ప్రభుత్వ ధ్యేయం.' అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నా మంచి తనమే ఇప్పటిదాకా చూశారు.. ఇక ఉపేక్షించను'ప్రజా భద్రత, శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చూస్తూ ఊరుకోను. వైసీపీ హయాంలో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసింది చాలక కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమం చూసి ఓర్వలేక రాక్షసుల మాదిరి రాష్ట్రంలో కుట్రలు చేస్తున్నారు. దేవతల రాజధాని అమరావతిని వేశ్యల రాజధాని అన్నారు. తెనాలిలో గంజాయి బ్యాచ్‌ను పరామర్శిస్తారా.? పొదిలికి గూండాలను తీసుకెళ్లి మహిళలపై దాడి చేసి రౌడీయిజం చేస్తారా.? ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా బుద్ధి రాలేదు. 'సమస్యలను అధిగమనించేందుకు మేము ప్రయత్నిస్తుంటే రాక్షసుల మాదిరి రాష్ట్రాన్ని అతలాకుతలం చేయాలని, శాంతిభద్రతల సమస్య సృష్టించి ప్రజలకు ఇబ్బందులు కలిగించాలని రకరకాల విన్యాసాలు చేస్తున్నారు. నేరాలు, ఘోరాలు చేసే వారికి అండగా ఉంటున్నారు. ఇలాంటి వారికి మద్దతిస్తున్న నీకు ప్రజలెందుకు నీకు మద్దతివ్వాలి. పొగాకు క్వింటాకు రూ.12 వేలు ధర ఇస్తున్నాం. బాధ్యత లేకుండా వేల మందిని వెంటేసుకుని పొదిలి వెళ్లి హంగామా చేశారు. దేవతల రాజధాని అమరావతి వేశ్యల నగరమా? ఎంత కొవ్వెక్కితే ఇలాంటి మాటలు వస్తాయి.? అమరావతిపై చేసిన మురికి వ్యాఖ్యలను పక్కదారి పట్టించేందుకే పొదిలి వెళ్లి గొడవలు చేశారు. అక్కడ మహిళలపై రాళ్లదాడి చేశారు. శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే చూస్తూ ఊరుకోను. ప్రజల భద్రత విషయంలో రాజీపడను. రౌడీయిజం చేసి పెత్తనం చేయాలంటే ఆటలు సాగనివ్వను. ఇప్పటివరకూ నా మంచితనం చూశారు. ఇకపై ఉపేక్షించను' అని సీఎం చంద్రబాబు తీవ్రంగా హెచ్చరించారు.

## మెడికల్ కాలేజీ హాస్టల్‌లోకి దూసుకెళ్ళిన విమానం

మొదటిపేజీ తరువాయి

స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ఘటనా స్థలంలో హృదయ విదారక దృశ్యాలు కనిపించాయి. "ఓ వ్యక్తి తన బిడ్డ ప్రాణాలు కాపాడేందుకు నాలుగో అంతస్తు నుంచి కిందకు విసిరేశాడు" అని ఓ స్థానికుడు కన్నీటిపర్యంతమయ్యాడు. అదే అంతస్తు నుంచి దూకిన ఓ మహిళ తీవ్రంగా గాయపడింది. భవనంలో మంటలు వ్యాపిస్తుండటంతో చాలా మంది కిటికీల నుంచి దూకడం కనిపించింది. అధికారిక మృతుల సంఖ్య ఇంకా వెలువడనప్పటికీ, ఇంటర్న్ డాక్టర్ల హాస్టల్‌పై ఎయిర్ ఇండియా విమానం కూలిన ఘటనలో ఎనిమిది నుంచి తొమ్మిది మందికి పైగా మరణించి ఉండవచ్చని సంబంధిత వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## విశాఖలో యోగా దినోత్సవం

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



ఆర్కే బీచ్ నుండి భీమునిపట్నం వరకు 27 కిలోమీటర్లు దాదాపు 5 లక్షల మందితో గిన్నిస్ బుక్ ఆ ఆఫ్ ఆఫ్ వరల్డ్ రికార్డులో చేరేటట్లు ఈరోజు నుండి మన వార్డుల్లో ఆయా ప్రదేశాల్లో యోగా కార్యక్రమాలు మొదలైనవి ముఖ్యంగా ములగాడ మండలం 58 మరియు 59 వార్డుల ఆంజనేయస్వామి గుడి వద్ద బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు గౌరవనీయులు పివిఎన్ మాధవ్ పర్యవేక్షణలో యోగా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోలిమేర శ్రీనివాస్ గారు.. దాడి రమేష్ కొక్కిలిగడ్డ విజయబాబు లక్కరాజు రామకృష్ణ మల్లా రవి తెపల సతీష్ . గుర్తులు సతీష్ వసుంధర పరిమి కృష్ణ జీలకర్ర భువనేశ్వరి .. ఇతర పెద్దలు యువత పెద్ద ఎత్తున పాల్గొని యోగా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినారు.. మాధవ్ చాలా రకాల యోగాసనాలు ప్రదర్శించి అందరి చేత చేయించినారు.. ఆరోగ్యమే మహాభాగ్యం అనే సూత్రాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని యోగ ప్రతి ఒక్కరూ చేయాలని ప్రపంచాన్ని యోగ లోకి తీసుకొచ్చి ప్రపంచ మానవ పౌరులు అందరు కూడా కలిసిమెలిసి ఉండేలా చేయాలని వివరించినారు తదనంతరం అమ్మ పేరుతో మొక్క అనే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినారు.

## కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలం పూర్తియిన సందర్బంగా సంబరాలు

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి అయిన సందర్బంగా సీతంపేట జనసేన పార్టీ కార్యాలయంలో కేక్ కటింగ్ చేశారు. అనంతరం మీడియా సమావేశంలో ఉషాకిరణ్ , బోలిశెట్టి సత్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పదంలో తీసుకోని వెళుతున్నారని అన్నారు, నాటి ప్రభుత్వం రాక్షస పాలనా నుండి ప్రజలను అభివృద్ధి మరియు సంక్షేమం దిశగా నడిపిస్తున్నారని అన్నారు, ఎన్నో కంపెనీలు ఆంధ్రప్రదేశ్ లో పెట్టుబడులు పెట్టె దిశగా అడుగులు వేస్తున్నాయి అన్నారు, ప్రజలకు మంచి పాలన అందించడమే ఈ ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు, ఈ సందర్బంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నార్త్ ఇంచార్జ్ పసుపులేటి ఉషాకిరణ్, సౌత్ ఇంచార్జ్ శివప్రసాద్ రెడ్డి, ఈస్ట్ ఇంచార్జ్ బొలిశెట్టి సత్యనారాయణ, 42వ వార్డు కార్పొరేటర్ ఆళ్ల లీలావతి, 43వ వార్డు కార్పొరేటర్ ఉషశ్రీ, జనసేన నాయకులు మాసిపోగు రాజు, జీకే, శంకు వెంకటేశ్వరరావు, మర్రివేముల శ్రీనివాసరావు, వీర మహిళలు కొల్లి సింహాచలం, యజ్ఞశ్రీ, శ్రావణి, ఝాన్సీ మరియు జనసేన వివిధ వార్డుల అధ్యక్షులు,వార్డు ఇన్చార్జిలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖ డైరీ లో కార్మికులకు కనీస వేతనం చట్టం అమలు చేయాలని ఏ.ఐ.టీ.యూ.సి డిమాండ్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



విశాఖ డైరీ లో పాల కేంద్రాల వద్ద 40 సంవత్సరాల నుండి పనిచేస్తున్న కార్యదర్శులకు హెల్పర్లకు కనీస వేతనం చట్టం అమలు చేయాలని ఏ.ఐ.టీ.యూ.సిఆధ్వర్యంలో కార్మికులు గాంధీ నగరం పాలకేంద్ర నుంచి ర్యాలీగా వచ్చి కొత్తూరు జంక్షన్ లో మానవ హారం చేసి చోడవరం తహసీల్దార్ వారికి వినత పత్రం ఇస్తూ విశాఖ డైరీ యాజమాన్యం పాల కేంద్రాల్లో పనిచేస్తున్న కార్యదర్శులు మరియు హెల్పర్లకు కనీస వేతన చట్టం అమలు చేయ కుండా కార్మికుల యొక్క శ్రమ దోపిడి గురవుతున్నారు విశాఖ డైరీ యాజమాన్యం పైన చర్యలు చేపట్టాలన విశాఖ డైరీ పాలకేంద్రాల్లో పనిచేస్తున్న కార్మికులకు ఈ.ఎస్.ఐ స్కీమును అమలు చేయాలని గతంలో పని చేసిన కార్మికులను అక్ర మంగాతొలగించి ఉన్నారని వాళ్లని విధుల్లోకి తీసు కోవాలని గ్రాడ్యుటి మంజూరు చేయాలని. డిమాండ్ చేస్తూ అనకాపల్లి జిల్లా కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో మండల రెవెన్యూ కార్యా లయం వద్ద నిరసన తెలియ జేసి ఎమ్మార్వో కి వినతిపత్రం సమర్పించి వెంటనే విశాఖ డైరీ యొక్క కార్మికుల శ్రమ దోపిడి గురవుతా ఉన్నారని దీనిపైన ఉన్నతాధికారులతొ ఎంక్వైరీ చేయించి విశాఖ డైరీ యాజమాన్యం మరియు పాలకవర్గం పైన చర్యలు చేపట్టి విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గంగు పాము కనకారావు,దాడి రామారావు,బోడ్డెడ ప్రసాద్ మరియు సుమారుగా 200 మంది కార్మికులు పాల్గొన్నారు

## నాలుగు దశాబ్దాలుగా కొనసాగుతున్న డాక్టర్ కందుల సేవా కార్యక్రమాలు

### మానవసేవే మాధవసేవ అంటున్న డాక్టర్ కందుల

### దివ్యాంగురాలకు వీల్ చైర్ అందుచేత

ప్రజాభూమి విశాఖ ప్రతినిధి



ప్రతి ఒక్కరూ సేవా భావంతో మెలగాలని విశాఖ దక్షిణ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు అన్నారు 30వ వార్డు జాలారిపేట ప్రాంతానికి చెందిన దివ్యాంగురాలు ఆదమ్మకు వీల్ చైర్ అంద జేశారు ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ మానవసేవే మాధవ సేవ అన్నారు ఈ క్రమంలో తాను నాలుగు దశాబ్దాల నుంచి తన సొంత నిధులతో ఎన్నో సేవా కార్య క్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు కెఎన్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్గా, సంఘ సేవకునిగా,ఒక ప్రజా ప్రతినిధిగా సహాయం అడిగిన ప్రతి ఒక్కరికి కాదనకుండా లేదనుకుండా తన పరిధి మేరకు అందరికీ సహాయం చేస్తున్నట్లు వెల్లడించారు సేవా కార్యక్రమాలలో రాజ కీయాలకు చోటు లేదన్నారు. రాజకీయ కులమాతల కతీతంగా తన సేవా కార్య క్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు తాను అందు బాటులో ఉంటూ వారికి సహాయం చేస్తున్నట్లు వెల్ల డించారు ఈ కార్యక్రమంలోరాఘవ,కందుల కృష్ణ,దేవి, ఉమా,వరలక్ష్మీ,కుమారి తది తరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అసిస్టెంట్ ప్రొఫెసర్ (వైద్యులు) జీతాలు పెంచాలి :విశాఖ వైద్య విజ్ఞాన సంస్థ అసిస్టెంట్ ప్రొఫెసర్ డిమాండ్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి




విశాఖ వైద్య విజ్ఞాన సంస్థలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్న వైద్యులకు జీతాలు పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు విశాఖపట్నం విమ్స్ హాస్పిటల్ లో గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటల వరకు తమ మౌన నిరసన తెలియజేశారు. అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధుల్లో చేరి మూడేళ్లు దాటిన 92,000 జీతానికే విధులు నిర్వహిస్తున్నామని, కాంట్రాక్టర్ పద్ధతిలో ఆంధ్రప్రదేశ్లో పలాస కిడ్నీ హాస్పిటల్ లో విధులు నిర్వహిస్తున్న వైద్యులకు దాదాపు లక్ష 60,000 ఇస్తున్నారని అదే క్యాడర్ కు చెందిన తమకు మాత్రం 92000 ప్రభుత్వం ఇస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక పీజీ స్టూడెంట్స్ స్టైఫండ్ మాకంటే ఎక్కువ వస్తుందా అని అన్నారు మూడేళ్లు దాటినప్పటికీ రెన్యువల్ చేయలేదని భవిష్యత్తులో పెంచిన జీతాలతో కాంట్రాక్టు రెన్యూ చేయాలని విమ్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ కోరారు కోరారు. అయితే కేవలం ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు మాత్రమే రెండు గంటల పాటు నిరసన వ్యక్తం చేస్తున్నామని 11 గంటలకు యధావిధిగా విధులు నిర్వహిస్తామని తెలియజేశారు. రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు మా ఆవేదనను రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వైద్యశాఖ మంత్రులు అర్థం చేసుకొని తమకు న్యాయం చేస్తారని ప్రభుత్వాన్ని కోరినట్లు విశాఖ వైద్య విజ్ఞాన సంస్థ వైద్యులు తెలిపారు.

## యోగా వైద్యో నారాయణో హరి..- ఔషధాన్ని మించిన ఔన్నత్యం యోగాసనాలది

**- డాక్టర్స్ థీమ్‌తో విజయవంతంగా 23వ రోజు యోగాంధ్ర కార్యక్రమం**
**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ప్రాణాలను నిలబెట్టే వైద్యుణ్ని భగవంతుడితో పోలుస్తూ వైద్యో నారాయణో హరి అంటారని... అయితే అనారోగ్యాన్ని దూరం చేసేందుకు వైద్యులిచ్చే ఔషధాన్ని మించిన ఔన్నత్యం యోగాసనాలదని.. యోగాచరణ ద్వారా రోగాలు దరిచేరకుండా చూసుకోవచ్చని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

గురువారం బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో జిల్లా అధికార యంత్రాంగం, విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో యోగాంధ్ర 23వ రోజు కార్యక్రమాల్లో భాగంగా డాక్టర్స్ థీమ్ యోగా జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ.. విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర, వైద్య ప్రముఖులతో కలిసి యోగాసనాలు అభ్యసించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ యోగాసనాల అభ్యసనను చిన్నప్పటి నుంచి జీవితంలో భాగం చేసుకోవడం ద్వారా అనారోగ్య సమస్యలు రాకుండా ఆనందమయ జీవితాన్ని సొంతం చేసుకోవచ్చని పేర్కొన్నారు. . మనిషి అనారోగ్యం బారిన పడకుండా యోగాసనాలు రక్షణ కవచంగా ఎలా ఉపయోగపడ తాయో ఒకవేళ ఏదైనా సమస్య వస్తే వైద్యుల చికిత్సకు కొన్ని రకాల యోగాసనాలు, ధ్యానం తోడైతే తొందరగా కోలుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా సమాజంలోని ప్రతివర్గానికి యోగాను చేరువచేయాలనే ఉద్దేశంతో థీమ్ యోగా కార్యక్రమాలను నిర్వహించడం ఆనందంగా ఉందని, ఈరోజు ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు, వైద్య విద్యార్థులు, వైద్య ఆరోగ్య సిబ్బందితో యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. స్వర్ణాంధ్ర దార్శనికత దిశగా చేసే ప్రయాణంలో సుసంపన్న, ఆరోగ్య ఆంధ్ర సాకారానికి ప్రతిఒక్కరూ రోజులో కొంత సమయాన్ని యోగాసనాలకు కేటాయించి, ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, డా. ఉషారాణి, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జిల్లా అధ్యక్షులు డా. హనుమయ్య, ఫాగ్సీ ప్రతినిధి డా. త్రిపుర, రమేష్ హాస్పిటల్ వైద్యులు డా. పి.రమేష్, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, ఆయుష్ అధికారి డా. రామత్లేహి, డా. జె.సుమన్, డా. రత్నప్రియదర్శిని, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, వైద్యనిపుణులు డా. సింగరి ప్రభాకర్, డా. కోడె ప్రభాదేవి, ఆయుష్ ఆస్పిటల్ వైద్యులు డా. రమేష్, అనిల్ న్యూరో వైద్యులు డా. అనిల్, అమెరికాన్ ఆంకాలజీ వైద్యులు డా. సుబ్బారావు, హృదలాయ హాస్పిటల్స్ వైద్యులు డా. శివప్రసాద్, సిద్ధార్థ వైద్య కళాశాల ప్రతినిధులు, నగరంలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలల వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు

**-అభినందించిన ప్రిన్సిపాల్ నీలకంఠరెడ్డి**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పట్టణంలోని సువర్ణ భారతి జూనియర్ కళాశాలకు చెందిన ఇద్దరికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించిన షైనింగ్ స్టార్స్ అవార్డులు దక్కడం సంతోషంగా ఉందని కళాశాల ప్రిన్సిపాల్ నీలకంఠ రెడ్డి పేర్కొన్నారు. షైనింగ్ స్టార్స్ అవార్డు సాధించిన ఎస్.చంద్రకళ, ఎస్.ముస్రత్ బానులను గురువారం కళాశాలలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నీలకంఠ రెడ్డి మాట్లాడుతూ, ఇంటర్ లో గత విద్యాసంవత్సరంలో ప్రథమ, ద్వితీయ ఇంటర్ లో తమ కళాశాలకు చెందిన విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చినారని తెలిపారు. ద్వితీయ సంవత్సరం ఇంటర్ లో ఎంపిసి విభాగంలో నిహారిక, చాల్యాలు 987, చంద్రకళ 982, మైత్రి 974, సిఈసిలో ముస్రత్ బాను 953, ప్రథమ సంవత్సరం ఇంటర్ లో ఎంపిసిలో అనూష 464, బైపిసిలో అక్షిత 435, ఎంఈసిలో రామ్ చరణ్ 472, సిఈసిలో చందన 487 మార్కులు సాధించారన్నారు. షైనింగ్ అవార్డు కింద ఒక్కో విద్యార్థినికి రూ.20 వేలు చెక్కు రూపంలో జిల్లా కలెక్టర్ చేతన్, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డిల నుండి అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు షామీర్, హరి, శ్రీనాథ్, వరుణ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ ప్రభుత్వ పాలనకు ఏడాది పూర్తి. లేపాక్షి లో నేతలు సంబరాలు.

ప్రజాభూమి,లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలో ఎన్డీఏ ప్రభుత్వ పాలన ఏడాది కాలం పూర్తి అయిన సందర్భంగా టిడిపి, బిజెపి, జనసేన నేతలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా దివంగత మాజీ ముఖ్యమంత్రి నటరత్న తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఎన్డీఏ నేతలు మాట్లాడుతూ, ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో ఆంధ్ర రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందన్నారు. ద్వితీయ సంవత్సరం ఎన్డీఏ ప్రభుత్వం పాలన పూర్తయ్యేనాటికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేరుస్తారన్నారు. కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ అభిలాష్, సీనియర్ నాయకులు జయప్ప, ఆనంద్ కుమార్, సిరి వరం కృష్ణప్ప, సూర్య ప్రకాష్, చంద్రశేఖర్ గౌడ్, బయన్నపల్లి రవి, జనసేన కన్వీనర్ బాలాజీ, బిజెపి కన్వీనర్ నరసింహమూర్తిలతో పాటు అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసల మానేపల్లి అంగన్వాడీ కేంద్రంలో సిడిపిఓ ఆధ్వర్యంలో అన్నప్రాసన.

ప్రజా భూమి,లేపాక్షి



మండల పరిధిలోని బిసల మానేపల్లి అంగన్వాడి కేంద్రంలో బుధవారం సిడిపిఓ వరలక్ష్మి ఆధ్వర్యంలో చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా సిడిపివో మాట్లాడుతూ, చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపే విధంగా తల్లిదండ్రులను చైతన్య పరచాలని అంగన్వాడీలకు సూచించారు. చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల్లో అవసరమైన పోషకాహారాన్ని ఇవ్వడం జరుగుతుందని, దీంతోపాటుగా ఫ్రీ స్కూల్ ఎడ్యుకేషన్ కూడా అందజేస్తామని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం పలువురు చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాలక్క, అంగన్వాడీ కార్యకర్తలు గీత, మమత తదితరులు పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-చిన్నారిని కుటుంబ సభ్యులకు అప్పగించిన ట్రస్ట్ ప్రతినిధులు**

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అపరిచిత వ్యక్తుల పట్ల చిన్నారులు అప్రమత్తంగా ఉండాలని అల్ ఇందాద్ ట్రస్ట్ ప్రతినిధులు పేర్కొన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సంఘటనను దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు పిల్లల పట్ల బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఓ అపరిచిత వ్యక్తి గురువారం పట్టణంలోని పదేళ్ల చిన్నారిని ఐస్ క్రీం, చాక్లెట్ ఇప్పిస్తానని నగరిగెర, లేపాక్షి మధ్యలో వైన్ షాప్ దగ్గరికి తీసుకెళ్లాడు. అయితే ఈ విషయాన్ని గమనించిన ఆటో డ్రైవర్ రామాంజి సమాచారాన్ని లేపాక్షి లో ఉన్న బాబా దృష్టికి తీసుకెళ్లారు. దీనికి తోడు ఆ చిన్నారిని అపరిచిత వ్యక్తి నుండి కాపాడి బాబా వద్దకు చేర్చారు. బాబా హిందూపురంలోని అల్ ఇందాద్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడికి సమాచారం అందించారు. దీంతో ట్రస్ట్ ప్రతినిధులు వెంటనే స్పందించి లేపాక్షికి చేరుకుని ఆ బాలికతో వివరాలను తెలుసుకొని క్షేమంగా కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రతి తల్లిదండ్రులు తమ చిన్నపిల్లలకి జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ప్రస్తుతం సమాజంలో ఇలాంటి నీచమైన వ్యక్తులు ఉంటారని, మీ పిల్లలను మీరే జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. సామాజిక సేవా కార్యక్రమాలకు తమ ట్రస్ట్ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు ఎం.డీ.ఎస్ అమన్, ప్రతినిధులు సాదిక్, రహన్, బాబా ఫక్రుద్దీన్, మూయిన్, ఆరిఫ్, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విత్తన వేరుశనగ పంపిణీని ప్రారంభించిన ఎన్డీఏ నేతలు.

ప్రజా భూమి, లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షి లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఎన్డీఏ నేతలు విత్తన వేరుసెనగ పంపిణీని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీతో అందజేసిన విత్తన వేరుశనగను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి కన్వీనర్ అభిలాష్, సీనియర్ నాయకులు జయప్ప, ఆనంద్ కుమార్, సిరివరం కృష్ణప్ప, జనసేన పార్టీ కన్వీనర్ బాలాజీ,బిజెపి కన్వీనర్ నరసింహ మూర్తి పాల్గొన్నారు.

## సీసీ రోడ్డును పరిశీలిస్తున్న పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ సుధాకర్

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల పట్టణంలో సిసి రోడ్లను పరిశీలించిన పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ గురువారం పట్టణంలోని పోరుమామిళ్ల ప్రధాన రహదారిలో సిసి రోడ్డు వేస్తుండగా ఆయన స్వయంగా వెళ్లి పరిశీలించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో రోడ్లు పనులు నిలిచిపోయాయని కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక వెంటనే పోరుమామిళ్ల ప్రధాన రహదారిని సుందరంగా ఏర్పాటు దిశగా సాగుతున్న పనులను స్వయంగా పరిశీలించడం జరిగిందన్నారు. నాణ్యమైన రోడ్డు ఏర్పాటుకు కాంట్రాక్టర్లు కూడా సహకరించాలని అప్పుడే పది కాలం పాటు రోడ్లు నాణ్యతతో ఉంటాయని ఆయన తెలియజేశారు.

## తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ ను పరామర్శించిన జిల్లా టిడిపి కార్యదర్శి జయరామి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



తుంగభద్ర ప్రాజెక్ట్ హైలెవెల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి ని కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి గురువారం పరామర్శిం చారు. ఆయన కొంత కాలంగా వెన్ను నొప్పి తో బాధపడుతూ ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. వెన్ను నొప్పితో బాధపడుతున్న జోగిరెడ్డి కి ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి పులివెందుల నియోజకవర్గం కసనూరు గ్రామంలోని ఆయన స్వగృహం లో కలిసి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసు కున్నారు. వారు తొందరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మీరు తొందరగా కోలుకొని మీ రాజకీయ అనుభవంతో టిడిపి పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని సింగారెడ్డి జయరామి రెడ్డి సూచించారు. మారెడ్డి జోగిరెడ్డి ని పరామర్శించిన వారిలో పులివెందుల సర్పంచ్ ల సంఘం అసోసియేషన్ తాలుకా అధ్యక్షులు బోగ్గుల భాస్కర్ రెడ్డి, వేముల మండల టిడిపి కన్వీనర్ బ్రహ్మయ్య, టిడిపి నాయకులు చాగలేరు మహేష్ ఉన్నారు.

## విమాన ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



గుజరాత్ లోని అహ్మదాబాద్ విమాన ప్రమాదంలో మరణించిన కుటుం బాలకు గురువారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదిం చాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మన ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.

## బండవేషంలో శ్రీ మిట్ట గంగమ్మనుదర్శించుకున్న భక్తులు..!

ప్రజా భూమి,చంద్రగిరి:



చంద్రగిరి లోని శ్రీ మిట్ట గంగమ్మ ఆలయంలో జాతర సందర్భంగా ,గురువారం అమ్మవారికి పంచామృతాభిషేకం గావించి, అమ్మ వారికి పూజలు నిర్వహించారు. శ్రీమిట్ట గంగమ్మ జాతర సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనిఅమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయమునకు వచ్చిన భక్తులకు ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, అర్చకులు సుబ్బు స్వామి, భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు. సాయంత్రం బండ వేషం వేసి భక్తులుఅమ్మవారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉగ్రాణం సుబ్రహ్మణ్యం రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు కాపు వీధి సునీల్ భక్తులు పాల్గొన్నారు.

# కూటమి ఆధ్వర్యంలో సంవత్సరపు వేడుకలు

ప్రజా భూమి, కామవరపుకోట



కూటం పార్టీ ఏర్పడి సంవత్సర కాలం పూర్తి చేసుకున్నందుకు తడికలపూడిలో ఉత్సవ వేడుకోలు నిర్వహించారు. ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం కామవరపుకోట గ్రామంలో ఈరోజు కూటమి ప్రభుత్వం సు పరిపాలనకు ఏర్పడి సంవత్సరం అయిన సందర్భంగా ఈరోజు కామవరపుకోట లో ఎన్టీ రామారావు విగ్రహం వద్ద కామవరపుకోట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఆధ్వర్యంలో ఏలూరి హరి రామకృష్ణ హరిబాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలు మాలలు వేసి నివాళులర్పించారు. జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం అంటూ నినాదాలు తీసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి నేటికీ సంవత్సరం అయిన సందర్భంగా కూటమి ప్రభుత్వ నాయకులు కార్యకర్తలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో కామవరపుకోట ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కూటమి ప్రభుత్వం నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం కేక్ కటింగ్ చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామీలు ఒక్కొక్కటి అమలుపరుస్తూ వస్తున్నారని అలాగే తల్లికి వందనం కార్యక్రమం కూడా ప్రారంభిస్తున్నారని కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇంకెన్నో మంచి మంచి కార్యక్రమాలు చేపడుతుందని కూటమి నాయకులు అన్నారు. ఈకార్యక్రమంలో కామవరపుకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏలూరి హరి రామకృష్ణ హరిబాబు, మద్ది పోటి నాగేశ్వరరావు, గంట సుధీర్ బాబు, ఎస్కే వలి,బొంతు వెంకటేశ్వరరావు, తడికలపూడి పంచాయతీ మాజీ సర్పంచ్ మెరుగు సుందర్ రావు, నల్లూరి సత్తిబాబు,బిజెపి నాయకులు సురేష్, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పామాయిల్ రైతులను ఆదుకోవాలి:గిరిజన ప్రాంతాల రైతులు వేడుకలు

ప్రజాభూమి, జీలుగుమిల్లి




కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దిగుమతి సుంకంలో రాయితులు అధికంగా రావడంతో ఆ ప్రభావం రైతంగంపై పడిందని, దీంతో రైతులు మట్టి కొట్టుకునే పోయే ప్రమాదం నెలకొందని ఏలూరు పార్లమెంట్ సభ్యులు పుట్ట మహేష్ కుమార్ కు గిరిజన ప్రాంతపు రైతులు మొరపెట్టుకున్నారు. పామాయిల్ రైతులతో ఎంపీ పొట్ట మహేష్ యాదవ్ నీ ఏలూరు ఆయన కార్యాలయం వద్దపామాయిల్ రైతులు కలవడం జరిగింది. ఈ కార్యక్రమానికి జీలుగుమిల్లి మండలం. మక్కినవారిగూడెం.బుట్టాయిగూడెం. తాడువాయి .జంగారెడ్డి మండలం చింతలపూడి మండలం ఇతర గ్రామాల ప్రజలు ఎంపీ ని కలిసి ఎంపీ కి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జీలుగుమిల్లి మండలం నుంచి జిల్లా బిజెపి కార్యదర్శి చాత్రాతి లీలా ప్రసాద్, మండల వైస్ ప్రెసిడెంట్ భీమిరెడ్డి సత్యవరప్రసాద్ రెడ్డి,పైడిమర్ల కోటిరెడ్డి, అలవాల సోమిరెడ్డి, పేరం జగదీష్, జిల్లా తెలుగుదేశం రైతు ఉపాధ్యక్షులు ఉండవెల్లి సోమ సుందరం , ఏజెన్సీ ప్రాంతాల నుండి పలువురు రైతులు పాల్గొన్నారు.

# నేడే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిరసనలు

ప్రజా భూమి ప్రతిదిది, చింతలపూడి



కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయ్యి ఏడాది కాలం పూర్తి అయ్యిన ఫీజు రీయింబర్స్మెంట్ మరియు నిరుద్యోగ భృతి పథకాలు అమలు చేయకపోవడానికి నిరసనగా వైయస్సార్ సిపి పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయ రాజు చెప్పారు. ఏలూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షులు దూలం నాగేశ్వర రావు ఆధ్వర్యంలో ఈ ధర్నా కార్యక్రమం నిర్వహించబడును. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిలుగా రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా మరియు రాష్ట్ర యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి హాజరు అవుతారు.

13వ తేది అనగా ఎల్లుండి ఉదయం 9.30 గంటలకు ఫైర్ స్టేషన్ లో గల వైఎస్ఆర్ విగ్రహం వద్ద నుండి పాదయాత్ర గా వెళ్ళి జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించబడును, అనంతరం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందచేయబడును. ఈ కార్యక్రమమునకు ఏలూరు పార్లమెంట్ ఇంచార్జ్ కారుమూరి సునీల్ కుమార్ , మన చింతలపూడి నియోజకవర్గం ఇంచార్జ్ కంభం విజయరాజుఏడు నియోజకవర్గాల ఇంచార్జ్ లు పాల్గుంటారు. చింతలపూడి నియోజకవర్గ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# రుద్రం కోటలో అభయాంజనేయ స్వామి పదవ వార్షికోత్సవ వేడుకలు.





ప్రజా భూమి, వేలేరుపాడు

మండలంలోని రుద్రం కోట గ్రామంలో పవిత్ర గోదావరి నది తీరాన కొలువైయున్న అభయ ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం 10వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండితులు భాస్కర శాస్త్రి, నందీశ్వర్ శర్మ, యశస్వి ల ఆధ్వర్యంలో ఉదయం నుంచి మూల విరాట్ కి ప్రత్యేక అభిషేకాలు భక్తజన సందోహం మధ్య శాస్త్ర యుక్తంగా నిర్వహించారు. అనంతరం ఆకు పూజ ,కుంకుమ పూజ వంటి కార్యక్రమాలను కొనసాగించారు. ఈ కార్యక్రమాలలో భక్తజనులు పాల్గొని పునీతులయ్యారు. అనంతరం వాసిరెడ్డి జగన్, గుద్దేటి భాస్కర్ ల ఆధ్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో పాల్గొన్న భక్తులే కాక యావత్ గ్రామస్తులంతా పాల్గొన్నారు.

# నీటి కుంటలకు శంకుస్థాపనలు చేసిన ఎంపీడీవో, జన సైనికులు

ప్రజాభూమి, వేలేరుపాడు

వర్షపు నీటిని ఒడిసిపట్టే విధంగా ప్రభుత్వం చేపట్టిన నీటి కుంటల నిర్మాణాలకు గురువారం మండలంలోని సాగరపల్లి గ్రామంలో ఎంపీడీవో శ్రీహరి ,జనసేన నాయకులు ఆధ్వర్యంలో శంకుస్థాపనను జరిగాయి. ఈ కార్యక్రమాలను ఉద్దేశించి ఎంపీడీవో శ్రీహరి మాట్లాడుతూ ,వేలేరుపాడు మండలంలో ఇప్పటివరకు ప్రభుత్వం కేటాయించిన 140 నీటి కుంటలను ఉపాధి హామీ శ్రామికులతో పూర్తి చేయటం జరిగిందని, వీటిపై రైతులు చాలా ఆసక్తి చూపిస్తున్నారని పేర్కొన్నారు. మరికొన్ని నీటికుంటలకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. అవి మంజూరైన తక్షణం ఇదే ఉపాధి హామీ పనిలో భాగంగా పూర్తి చేయగలమని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కొవ్వాల క్రాంతి కుమార్, పొట్ల మోహన్ , దేవిరెడ్డి సుధాకర్, ఉపాధి హామీ సిబ్బంది కొవ్వల రాంబాబు, శివ, కన్నారావు, ఉపాధి కూలీలు ఉన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యత: ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.

**ఏలూరు క్యాంపు కార్యాలయంలో 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమం నిర్వహించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



ప్రజల నుంచి అర్జీల రూపంలో వచ్చే సమస్యల పరిష్కారాన్ని తొలి ప్రాధాన్యతగా నిర్దేశించుకుని, అందుకు తగిన విధంగా ప్రణాళికతో పనిచేస్తున్నట్లు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ఏలూరు శాంతినగర్ లోని క్యాంపు కార్యాలయంలో గురువారం ఎంపీ పుట్టా మహేష్ కుమార్ 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమాన్ని నిర్వహించారు. పలు గ్రామాల నుంచి తరలివచ్చిన ప్రజలు వ్యక్తిగత, సామాజిక సమస్యల పరిష్కారం కోరుతూ ఎంపీకి అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రజలు వినతుల రూపంలో తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను 70 శాతం పైగా పరిష్కరిస్తున్నామని, మిగిలిన సమస్యలు భూ వివాదాలకు సంబంధించిన అంశాలు కావడంతో జాప్యం జరుగుతుందని తెలిపారు. పార్లమెంట్ సమావేశాలు, అభివృద్ధి పనులకు సంబంధించిన నిధుల కోసం ఢిల్లీ వెళ్లిన సందర్భాల్లో తన కార్యాలయంలో నేరుగా వినతులు తీసుకునేందుకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపీ పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం కోసమే తాను రాజకీయాల్లోకి వచ్చానని, ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి కోసం పని చేస్తున్నట్లు ఎంపీ వెల్లడించారు. ఎంపీగా చట్ట సభలో అడుగు పెట్టిన ఏడాది కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, రానున్న నాలుగేళ్లలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు శ్రమిస్తున్నట్లు ఎంపీ తెలిపారు. అనంతరం పార్లమెంటు పరిధిలోని పామాయిల్ రైతులు ఎంపీ మహేష్ కుమార్ ను కలిసి తమ సమస్యల వివరించారు. పామాయిల్ రైతులకు సంబంధించి గిట్టుబాటు ధర కల్పించే అంశాన్ని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని, త్వరలోనే పరిష్కారం లభిస్తుందని ఎంపీ భరోసా ఇచ్చారు.

# ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి.

**ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి.**

**ఏలూరులో జరిగిన సుపరిపాలనకు ఏడాది మహాపాదయాత్రలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, మున్సిపల్ కార్పొరేషన్ చైర్ పర్సన్ షేక్ నూర్జహాన్ తో కలిసి పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్.**

ప్రజా భూమి ప్రతినిధి, ఏలూరు



ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం సమగ్రాభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ప్రజల ఆశీస్సులతో ప్రభుత్వం కొలువుదీరి ఏడాది పూర్తయిన సందర్భంగా ఏలూరులో జరిగిన సుపరిపాలనకు ఏడాది మహాపాదయాత్రలో ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య, మున్సిపల్ కార్పొరేషన్ చైర్ పర్సన్ షేక్ నూర్జహాన్ తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎంపీ మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా సుమారు రూ.1400 కోట్ల అంచనా వ్యయంతో 12 రైల్వే ఓవర్ బ్రిడ్జిలను కేంద్రం నుంచి రాబట్టామని, మరో నాలుగు కేంద్ర ప్రభుత్వం పరిశీలనలో ఉన్నాయని, వాటి నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరుకు తనవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీగా గెలిచిన మూడు నెలల్లోనే ఏలూరు రైల్వేస్టేషన్లో వందే భారత్ ఎక్స్ ప్రెస్ రైలు ఆగే విధంగా కేంద్ర ప్రభుత్వం నుంచి అనుమతి రాబట్టామని ఎంపీ పేర్కొన్నారు. అలాగే ఎన్నికల సమయంలో రూ.12 వేలు ధర ఉన్న పామాయిల్ కు రూ.21 వేల పైచిలుకు గిట్టుబాటు ధర వచ్చేందుకు కృషి చేశామని, ఇటీవల ప్రపంచ వ్యాప్తంగా చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో ధర కాస్త తగ్గిందని, ఇటీవల కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శిని కలిసి వినతి పత్రం అందజేసినట్లు ఎంపీ స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో ఒక ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోనే సుమారు రూ.2 వేల కోట్లకు పైగా అంచనా వ్యయంతో జాతీయ రహదారుల అభివృద్ధి జరుగుతుందని, శంకుస్థాపనలు చేసిన తర్వాతే తాము చేసిన పనులేంటో చెప్పుకుంటామని ఎంపీ వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు చేస్తున్న ఎంఎస్ఎంఈ పారిశ్రామిక పార్కుల్లో భాగంగా ఇటీవల చింతలపూడి నియోజకవర్గంలో 70 ఎకరాల్లో ఏర్పాటు చేస్తున్న పారిశ్రామిక పార్కుకు శంకుస్థాపన చేసిన విషయాన్ని ఎంపీ గుర్తు చేశారు. మిగిలిన అన్ని నియోజకవర్గాల్లో ఎన్ఎస్ఎంఈ పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేసేందుకు స్థల సేకరణ జరుగుతుందని ఎంపీ తెలిపారు. ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం ఆరు నెలల క్రితం మెగా జాబ్ మేళా నిర్వహించామని, ప్రభుత్వ పరంగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం జూలై 14న మరోసారి జాబ్ మేళా నిర్వహిస్తున్నామని, గత సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పినా పద్ధతి మార్చుకోవడం లేదని, ఇదేవిధంగా అసత్య ప్రచారాలు చేయడం కొనసాగిస్తే భవిష్యత్తులో మరింత మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని ఎంపీ హెచ్చరించారు. ఏలూరు నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య ఎంతో కష్టపడుతున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అవసరమైన నిధుల మంజూరుకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ హామీ ఇచ్చారు. అనంతరం జూలై 14న జరిగే జాబ్ మేళా పోస్టర్ ను ఆవిష్కరించారు.



# మంచినీటిపథకం పనిచేయక పది రోజులు

## పట్టించుకునే నాధుడే లేడు. మంచినీటికై అల్లాడుతున్న జగన్నాధపురం గ్రామస్తులు.

ప్రజాభూమి, వేలేరుపాడు

మండల కేంద్రమైన వేలేరుపాడు కి మిళితమై ఉన్న తాటుకూరుగొమ్ము, గ్రామపంచాయతీలోని జగన్నాధపురం గ్రామస్తులు గత పది రోజులుగా మంచినీటికై అల్లాడుతున్నారు. ఈ గ్రామంలో ఏర్పాటు చేసిన మంచినీటి పథకం మరమ్మతులకు నోచుకుని పది రోజులు కావస్తున్న పట్టించుకునే నాధుడు లేక పోవటం విశేషం. ఈ విషయం గ్రామస్తులు సంబంధిత అధికారులకు , ఎంపీడీవోకు అనునిత్యం విన్నవించుకున్నప్పటికీ ఏ విధమైన స్పందన లేకపోయిందన్న ఆవేదనను గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజు మరమ్మతు పనులు రేపు చేస్తాం అని చెప్పటమే తప్ప చేసిన పాపాన పోలేదని వాపోతున్నారు. దీనితో గ్రామస్తులుమంతా సుదూర ప్రాంతాల నుంచి గంటల తరబడి నీరు మోసుకోవాల్సిన దుస్థితి నెలకొందని పేర్కొన్నారు. ఈ విషయంపై సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి మంచినీటి పథకం మరమ్మత్తు పనులు త్వరితగతిన చేయాలని జగన్నాధపురం గ్రామస్తులంతా ముక్తకంఠంతో వేడుకుంటున్నారు. లేనిచో తామంతా రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి నెలకొంటుందని సూచనప్రాయంగా హెచ్చరించారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తోంది కూటమి ప్రభుత్వం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తోందనీ, ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి అన్నారు. స్థానిక రేఖపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనీ విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్‌లను గురువారం జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ ప్రధాన కార్యదర్శి బురక కన్నారావు, శ్రీరామగిరి దేవస్థాన చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు, రేఖపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల స్కూల్ చైర్మన్ వీర్ల శ్రీనివాస్, వైస్ చైర్మన్ కల్లి స్వాతి, స్కూల్ హెచ్.ఎం గొర్స కృష్ణమోహన్, ఉపాధ్యాయుడు సోంది విశ్వంత్ కుమార్, విద్యార్థుల తల్లి తండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనకు ఏడాది పూర్తి

ప్రజాభూమి, వి.ఆర్.పురం




కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన దగ్గర నుంచి రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని, సుపరిపాలనకు ఏడాది పూర్తి అయిందని, జడ్పీటీసీ వాళ్ల రంగారెడ్డి అన్నారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి అయిన సందర్భంగా, గురువారం కూటమి నాయకుల ఆధ్వర్యంలో రేఖపల్లి జంక్షన్ వద్ద గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, బాణాసంచా కాల్చి, అనంతరం కేక్ కటింగ్ చేసి అందరికి పంచి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పలువురు సీనియర్ నాయకులు మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు పోతుందని, ఈ ఏడాది పాలనలో రాష్ట్రవ్యాప్తంగా 204 అన్నా క్యాంటీన్ల పునరుద్ధరణ, దీపం పథకం ద్వారా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితం, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు దేశంలో ఎక్కడా లేనివిధంగా నెలకు 4000 పింఛను, ఒకటి నుండి ఇంటర్ వరకు చదివే ప్రతి విద్యార్థికి ఏడాదికి 15000 సాయం నేడే తల్లులు ఖాతాల్లో 8745 కోట్లు జమ,బీసీ సంక్షేమానికి 47 వేల 456 కోట్లు యాట వెయ్యి కోట్లతో ఆదరణ 3 పథకం, 30 ఏళ్ల కల ఏపీలో ఎస్సీ వర్గీకరణ, తదితర అభివృద్ధి పనులను చేపట్టిందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో ప్రతి ఇంటికి ప్రగతిని సంక్షేమాన్ని అందించాలని అలాగే ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకు ప్రతి జిల్లాలో సమగ్ర అభివృద్ధిని సాధించి రాష్ట్రాన్ని దేశంలోకెల్లా ప్రగతి పూర్వక రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నది కూటమి ప్రభుత్వ సంకల్పం, అందుకోసం ప్రజల ఆశీర్వాదం మరిన్ని పథకాలు ప్రణాళికలతో నిరంతరం శ్రమించేందుకు మీ మంచి ప్రభుత్వం కట్టుబడి ఉందనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఆచంట శ్రీనివాస్, జనసేన మండల అధ్యక్షుడు ములకల సాయి కృష్ణ, బిజెపి మండల అధ్యక్షుడు ముత్యాల రాంబాబు, మాజీ జడ్పిటిసి ముత్యాల రామారావు, టిడిపి మండల కార్యదర్శి బురక కన్నారావు, బిజెపి మండల కార్యదర్శి ఊయిక రత్తయ్య, జనసేన మండల కార్యదర్శి భాగుల అంజన్ రావు, టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు గొంది చంద్రయ్య, టీడీపీ మాజీ మండల అధ్యక్షుడు జంగాల మల్లికార్జున రావు, వైస్ ఎంపీపీ వడ్డాణపు భాగ్యలక్ష్మి, అరకు పార్లమెంట్ రైతు విభాగ కార్యదర్శి కోట్ల బాలయ్య, అరకు పార్లమెంటు ఎస్టీ సెల్ కార్యదర్శి పాయం రామారావు, ముత్యాల రమేష్, బొర్రా నరసింహారావు, మామిడి రాజు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కారం సిరమయ్య, దేవస్థాన చైర్మన్-2 పెందుర్తి సుదర్శన్ రావు, బొర్రా ఆదినారాయణ, యూనిట్ ఇన్చార్జి ముత్యాల చంద్రశేఖర్, వడ్డాణపు సత్యనారాయణ, రేవు సింహాచలం, కడుపు రాజు, బింగి విష్ణుమూర్తి, మోదుగు వెంకన్న బాబు, పోడియం రాజు, కుందూరు పావని, ప్రమీల, భానుచందర్ , మరియు ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన పార్టీ కార్యకర్తలకు సభ్యత్వం కిట్లు పంపిణీ

ప్రజాభూమి, వి.ఆర్.పురం



జనసేన పార్టీ వి.ఆర్.పురం మండల నాయకుల ఆధ్వర్యంలో మండలంలోని శ్రీరామగిరి పంచాయితీ చొక్కనపల్లి గ్రామం లోనీ జనసేన పార్టీ కార్యకర్తలకు గురువారం సభ్యత్వం కిట్లు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ, మహిళా అధ్యక్షురాలు బాగుల ప్రమీల మాట్లాడుతూ కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి చెందుతున్న విషయాన్ని గుర్తు చేశారు. పంచాయతీరాజ్ శాఖ మంత్రిగా నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమం పల్లెల అభివృద్ధికి బాటలు వేస్తున్నాయని, కూటమి ప్రభుత్వం విజయం సాధించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు, హామీలు నెరవేర్చారని అన్నారు. అదేవిధంగా తల్లికి వందనం పథకం ద్వారా పిల్లలందరికీ 15 వేల రూపాయలు చప్పున తల్లుల ఖాతాలో జమ అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానిదని సంతోషం వ్యక్తం చేశారు. సభ్యత్వం చేయించుకున్న కార్యకర్తలకు, వీరమహిళలకు ఐడి కార్డులు ఇన్సూరెన్స్ ఐడి, పేపర్లు అందించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బాగుల అంజన రావు, యూత్ నాయకులు పెడపెట్ల పవన్ కళ్యాణ్, ముంజపు సాయిరాం, సహాయ కార్యదర్సులు కోట్ల రాజిరెడ్డి, ముంజపు శ్రీరామ్, నాయకులు పెట్ట రమేష్, కోట్ల ముత్యాల రెడ్డి, ముర్ల రామ కృష్ణ రెడ్డి, ముర్ల కన్నమ్మ,కదల సమర సింహ రెడ్డి, వల్ల నాగేంద్ర రెడ్డి,కోట్ల రాజమ్మ, వల్ల నరేష్ రెడ్డి, కెచ్చల లచ్చి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జీవితాన్ని ప్రతిబింబించేదే నాటకం :రచయిత కట్టా వెంకటేశ్వరరావు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



సమాజంలోని రుక్మతలను రూపుమాపడానికి నాటకం ఎంతో తోడ్పడుతుందని రచయిత అన్నారు. ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామంలో శ్రీ నేరేళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవం సందర్భంగా ప్రదర్శించిన పలు నాటకాలు మంచి సందేశాలు ఇచ్చాయి బుధవారం రాత్రి ప్రదర్శించిన "ఇగో" నాటకం తండ్రి కూతుళ్ళ అనుబంధం తెలుపుతూ, కానీ పెంచిన తల్లిదండ్రులకు చెప్పకుండా లేచిపోయి ప్రేమ వివాహాలు చేసుకుంటున్న పిల్లల జీవితాలు, ఆ తండ్రి పడే ఆవేదన అలాంటి సన్నివేశాలతో అత్యంత సందేశాత్మకంగా ప్రదర్శించిన తీరు ప్రేక్షకులను ఆకర్షించింది. ఈ నాటకం అదే గ్రామానికి చెందిన నటుడు కట్టా వెంకటేశ్వరరావు అలియాస్ శ్రీను రచించి, దర్శకత్వ వహించారు. ఓలేటి చంటి బాబు , మాగాపు శ్రీనివాస్, కట్టా శ్రీనివాస్, కట్టా పండు, కుమారి సుజాత కలిసి నటించారు. ఈ నాటకం సూతి అప్పలరాజు ఆధ్వర్యంలో సి ఎన్ ఆర్ ఆర్ట్స్ చదవాల రాజా సమర్పణలో, కోలా ఎర్రబాబు నిర్మాతగా వ్యవహరించారు. ఇలాంటి నాటకాలు ప్రతీ సంవత్సరం ప్రదర్శించేందుకు ఎన్ ఆర్ ఆర్ట్స్ ఎప్పుడు తోడుగా ఉంటుందని చందువోలు రాజా అన్నారు. ఇగో లాంటి మంచి కథను అందించిన రచయిత , దర్శకుడు కట్టా వెంకటేశ్వరరావు అలియాస్ శ్రీను ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కట్ట మాట్లాడుతూ ఇలాంటి నాటక ప్రదర్శనలకు సహాయ సహకారాలు అందించిన ఉత్సవ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# బాదం మాధవరావు బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేత

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్నం బాదం మాధవరావు గర్ల్స్ హైస్కూల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పిఠాపురం నియోజవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాస్ సూచన మేరకు పిఠాపురం పట్టణంలో ఉన్న బాదం మాధవరావు బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు అందజేయడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం ద్వారా తల్లికి వందనం ప్రతి విద్యార్థికి 15000 చొప్పున అందజేయడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ జి.శ్యాంబాబు,విద్యా కమిటీ చైర్మన్ సూరంపూడి అనంతలక్ష్మి, పిఠాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ బాలిపల్లి రాంబాబు,కౌన్సిలర్లు కావాడ పోశయ్య జనసేన పార్టీ నాయకులు బండి రవి పోలిశెట్టి చంద్రశేఖర్, కోటేశ్వరరావు సూరంపూడి బాలు, గెద్దాడ కిషోర్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం అర్బన్ పిహెచ్సి ఆధ్వర్యంలో మలేరియా మాస ఉత్సవాలు మలేరియా అంతం మనతోనే:డాక్టర్ ఎం సౌభాగ్య సరోజ

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరం అర్బన్ పిహెచ్సి మలేరియా మాస ఉత్సవాలు లో భాగంగా ఈ రోజు కృష్ణాలయం వీధి ప్రధాన వైద్యురాలు డాక్టర్ ఎం సౌభాగ్య సరోజ పిలుపు నిచ్చారు. మలేరియా మాస ఉత్సవాలు సందర్భంగా హెల్త్ సూపర్ సూపర్వైజర్ ఎస్ విజయ లక్ష్మి పర్యవేక్షణ లో హెల్త్ అసిస్టెంట్ బిబిఆర్ ప్రసాద్ , ఏఎన్ఎం లుఆశా లు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌభాగ్య సరోజ మాటలాడుతూ ప్రతీ ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని బ్రీడింగ్ సోర్సెస్ నీ గుర్తించి దోమలుఅభివృద్ధి చెందకుండా చూడాలని, నీళ్ళ తొట్టెలు, కుండీలు లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఫ్రైడే డ్రై డే గా పాటించాలని ఇంటి పరిసరప్రాంతాలలో నీరు నిల్వలు లేకుండా ఎప్పటికప్పుడు వాటిని తొలగించాలని వారు కోరారు ఈ సందర్భంగా సబ్ యూనిట్ ఆఫీసర్ ఆనంద్ మాట్లాడుతూ మలేరియా అనేది దోమకాటు వల్ల వొస్తుందని కాబట్టి దోమలు వృద్ధి చెందకుండా జనాల లో అవేర్నెస్ కల్పించాలని కోరారు. చెత్త చెదారం ఊరికి దూరంగా వేయమని ఇండ్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోమని చెపుతూ మలేరియా అంతము మనపంతం చిన్నప్రాణులు పెను ప్రమాదందోమకాటు పెనుముప్పుదోమ పుట్ట రాదు కుట్టరాదు. అనే నినాదం తో పిలుపు నిస్తూ ర్యాలీ చేశారు.

### శ్రీ సీతారాముల వారి విగ్రహాల వెనుక భాగములో మకర తోరణాలకు

# వ్రత పురోహితులు రెండు కేజీల 345 గ్రాములు వెండితో మకర తోరణాలు బహుకరణ

ప్రజా భూమి ప్రతినిధి అన్నవరం




కాకినాడ జిల్లా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం నందు ప్రతీ రోజు నిత్య కళ్యాణ మండపం నందు జరుగు శ్రీ స్వామివారి నిత్య కళ్యాణమునకు క్షేత్ర పాలకులు అయిన శ్రీ సీతారాముల వారి విగ్రహముల వెనుక భాగంలో మకర తోరణం ను వ్రతపురహిత సూపర్ వైజర్లు అయిన అల్లంరాజు శ్రీనివాసు, గుత్తిన రామకృష్ణ , నాగాభట్ల రవి మరియు 43 సిబ్బంది ఒక బ్యాచ్ వారు 2 కేజీ ల 345 గ్రాముల వెండితో సుమారు మూడు లక్షల రూపాయలు విలువైన వెండి మకర తోరణమును తయారు చేయించి దేవస్థానం కార్యనిర్వహణాధికారి వీర్ల సుబ్బారావు బహుకరించారు

# ప్రతి కుటుంబానికి త్రాగునీరు అందించడమే కూటమి ప్రభుత్వం జయం

## ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట





ఆంధ్ర రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కాలం అయ్యింది గత ఏడాది జూన్ 12వ తేదీన జనసేన బిజెపి టిడిపి కలయికతో ఆంధ్ర రాష్ట్రంలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం దీనిలో భాగంగా సంవత్సరకాలం అవినా సందర్భంగా విజయోత్స ర్యాలీ జరుపుకోవడం జరిగింది దీనిలో స్థానిక ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కిర్లంపూడి మండలం సింహాద్రిపురం నుంచి మొదలుకొని సుమారుగా 200 కార్లు 150 బైక్ లు తో విజోత్సవ ర్యాలీ జరుపుకుంటూ కిర్లంపూడి మీదుగా జగ్గంపేట మండలం రామవరం గ్రామానికి చేరుకుని అక్కడ సిసి రోడ్లు ప్రారంభించడం జరిగింది అనంతరం జగ్గంపేట సంత మార్కెట్లో ఏర్పాటుచేసిన ?1,50,000 సామాజికలిగిన మంచినీటి ట్యాంకును జల జీవన స్రవంతిలో భాగంగా ట్యాంకును ప్రారంభించడం జరిగింది తద్వారా ఆయన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఉచిత కుళాయి ఇవ్వడమే కూటమి ప్రభుత్వ జయం అన్నారు ప్రధానంగా నీటి సమస్య మెట్ట ప్రాంతంలో ఏ ఇంటికి రాకూడదని ప్రధానమంత్రి నిధులతో జల జీవన స్రవంతి కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది గత ప్రభుత్వం ఈ పథకాన్ని తుంగలో తొక్కు వేయడంతోపాటు పైపులైన్లు ట్యాంకర్లు కట్టినట్టు సొమ్ము చేసుకుని జారీ చేసుకోవడం జరిగింది తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత తాను ఎమ్మెల్యే అయిన తర్వాత ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసిన అనంతరం నియోజవర్గంలో కోట్లాది రూపాయలు వెచ్చించి సాగునీరు తాగునీరు తో పాటు అటు రహదారులను నిర్మించడంతోపాటు వాటర్ ట్యాంకులు స్కూల్ అభివృద్ధిలు కళాశాలలు నిర్మించడంతోపాటు పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడం గృహాలు నిర్మించుకోవడానికి రుణాలు అంద జేయడంలో కోటమీ ప్రభుత్వం అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోయింది అభివృద్ధికి ఏజెండాగా జగ్గంపేట నియోజకవర్గం ముందుందని చెప్పుకోవచ్చు దీన్ని ఆసరాగా నేడు విజయోత్సవరాల్లో భాగంగా జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్.బిజెపి ఇంచార్జ్ డాటర్ కృష్ణ వర్మ. జ్యోతుల నెహ్రూ తో పాటు నాలుగు మండలాల చెందిన కూటమి నాయకులు కార్యకర్తలు వెలతో పాటు నాయకులు మారిశెట్టి భద్రం. ఎస్వీఎస్ అప్పలరాజు. పాండ్రంగి రాంబాబు. జీను మణి బాబు. పాలచర్ల నాగేంద్ర చౌదరి. వేములకొండ జోగారావు. సాంబత్తుల చంద్రశేఖర్.పీలా మహేష్. బంకు బాబురావు తదితరులు పాల్గొన్నారు

# వికసిత భారత్ సంకల్ప యాత్ర అభియాన్: రైతులు తమ భూమి లో భూసార పరీక్ష నిర్వహించుకోవాలి.

## వరిలో సన్న రకాలను వేసుకోవడం ద్వారా అధిక లాభాలతో పాటు అధిక లాబాలు వస్తాయి : కలువ చర్ల శాస్త్రవేత్తలు వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం




ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామ రైతు సేవా కేంద్రం నందు వ్యవసాయ అనుబంధ రంగాల ఆధ్వర్యంలో వికశిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి కృషి విజ్ఞాన కేంద్రం కలవచర్ల నుండి శాస్త్రవేత్తలు డా.ఎల్.కె.ప్రసాద్ హెడ్ డివిజన్ ఆఫ్ పోస్ట్ హార్వెస్ట్ మేనేజ్మెంట్ మరియు డా.బి.నాగేశ్వరరెడ్డి ఎస్ఎంఎస్ ( ఎల్ పి ఎం) వారు ముఖ్య అతిధులుగా పాల్గొనడం జరిగింది. కార్యక్రమాన్ని ఉద్దేశించి డా.ఎల్.కె.ప్రసాద్ రైతులకు కేంద్ర ప్రభుత్వం ద్వారా లభిస్తున్న పలు రకాల పథకాల కోసం వివరించడం జరిగింది. అందులో భాగంగా భూసార పరీక్షలు చేయించుకోవడం వల్ల కలిగే లాభాల గూర్చి వివరించారు.తదుపరి రైతులకు భూసార పరీక్ష పత్రాలను అందించడం జరిగింది. రైతులు వరిలో సన్న రకాలను వేసుకోవడం ద్వారా అధిక లాభాలతో పాటు మార్కెటింగ్ సులభతరం అవుతుంది అని తెలిపారు. మరియొక శాస్త్రవేత్త డా.బి. నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ పశుసంవర్ధక శాఖ ద్వారా ప్రభుత్వం అందచేస్తున్న పథకాల గూర్చి వివరించారు.అదే విధంగా మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి మాట్లాడుతూ రైతులు అందరూ ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గ చూపి ఆరోగ్యాలను కాపాడుకోవాలని తెలిపారు. వేసవి కాలంలో నేల ఖాళీగా ఉంచకుండా పచ్చిరొట్టగా (32 రకాలు) విత్తనాలు వేసి నేల సారాన్ని పెంచుకోవడం ద్వారా మంచి నాణ్యమైన దిగుబడులను పొందవచ్చని తెలిపారు. వ్యవసాయాన్ని మరింత సాంకేతికత వైపు తీసుకు వెళ్లేలా డ్రోన్ ను వినియోగించి ద్రవరూప ఎరువులు (నానో యూరియా, నానో డి.ఎ.పి) స్ప్రేయింగ్ చేయడం ద్వారా సమయంతో పాటు కూలి ఖర్చులను,ఎరువుల ఖర్చులను కూడా చాలా వరకు తగ్గించవచ్చు అని తెలిపారు.ఇన్సూరెన్స్ ఏజెంట్స్ శివ మరియు రమేష్ మాట్లాడుతూ ప్రీమియం చెల్లించడం ద్వారా కలిగే ప్రయోజనాలు గురించి క్షుణ్ణంగా వివరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ పీతల నూకరాజు గ్రామ ఉప సర్పంచ్ మజ్జూరి రామలింగేశ్వరరావు , గ్రామ రెవెన్యూ అధికారి కొట్టేటి.చంటిబాబు, ఇఫ్కో డ్రోన్ స్ప్రేయింగ్ ప్రొపరేటర్ డి.వి.వెంకటేశ్వర్లు, అన్ని గ్రామాల వ్యవసాయ ఉద్యానవన సహాయకులు,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది,గ్రామ పెద్దలు, రైతులు అధిక మొత్తంలో పాల్గొనడం జరిగింది.

# రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు తీస్తుంది

## ఇప్పటివరకు ప్రత్తిపాడు నియోజకవర్గంలో 40 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం

## కోటమ్మ ప్రభుత్వం ఏర్పడి ఏడాదైన సందర్భంగా విజయోత్సవ యాత్ర

## ఏ గ్రామానికి వెళ్లిన విజయోత్సవంలో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ కి ఘనస్వాగతం





ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం ప్రత్తిపాడు మండలం పెద్ద శంకర్లపూడి టిడిపి కార్యాలయం నుండి శంఖ వరం మండలం అన్నవరం గ్రామం వరకూ ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా ఆధ్వర్యంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ప్రత్తిపాడు మండలం పెద్ద శంకర్లపూడి లో ప్రారంభమైన ఈ ర్యాలీ లంపగలోవ , ఉత్తరకంచి, ఒమ్మంగి, శరభ వరం, గజ్జన పూడి , చింతలూరు, వెంకటనగరం, యు. జె పురం, శంఖ వరం మండలం కొంతంగి,కొత్తూరు, నెల్లిపూడి, కత్తిపూడి గ్రామాల మీదుగా అన్నవరం చేరుకొన్నారు.. ర్యాలీ లో అన్ని గ్రామాల్లో ప్రజలు సత్య ప్రభ రాజా కు పూలు చల్లుతూ, గజ మాలలు వేస్తూ ,హారతులు ఇస్తూ జేజేలు పలుకుతూ ఘన స్వాగతం పలికారు. సుమారు ఐదు గంటల పాటు కొనసాగిన ఈ యాత్ర అన్నవరంలో సత్యనారాయణ స్వామి పాదాల చెంత ముగిసింది. అనంతరం ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు తీస్తుందన్నారు. రాష్ట్రంలో అరాచక పాలనకు స్వస్తి చెప్పి ప్రజాస్వామ్య పాలనకు స్వాగతం పలికి ఏడాది అవుతున్న సందర్భంగా ఈ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఇప్పటికే 40 కోట్ల రూపాయలతో అనేక అభివృద్ధి పనులను నిర్వహించడం జరిగిందని సత్యప్రభ అన్నారు. మరో 10 కోట్ల రూపాయలతో ప్రస్తుతం అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. బీటీ రోడ్లు సిసి రోడ్లు అంగన్వాడి భవనాలు వసతి గృహాలు ఇలా అనేక రకాల అభివృద్ధి పనులు నియోజకవర్గంలో వేగవంతంగా జరుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కూటమి ఏడాది పాలన అభివృద్ధి,సంక్షేమం :పండుగలా కూటమి ఏడాది పాలన విజయోత్సవ వేడుకలు

## ఏడాదిలోనే హామీలు అమలు చేసిన మంచి ప్రభుత్వం మాది ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా





ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రజా సంక్షేమం,రాష్ట్ర అభివృద్దే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ఏడాది పాలన దిగ్విజయంగా సాగిందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు.కూటమి పాలన ప్రారంభమై విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్తిపాడు మండలం పెద శంకర్లపూడి నుండి ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం వరకు సుమారు 150 కార్లతో భారీ ర్యాలీ నిర్వహించారు.గ్రామ గ్రామాన మహిళలు హారతులతో నీరాజనాలు పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం ఆనందంగా ఉందన్నారు.ప్రత్తిపాడు నియోజకవర్గం పట్ల ప్రత్యేకమైన ప్రణాళికతో రూ.40 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేసామని,మరో రూ.10 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టమన్నారు.ప్రజా సంక్షేమాన్ని,నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి సారిస్తూ, ప్రజల అభిప్రాయలకు విలువిస్తూ వారి ఆలోచనలు,ఆకాంక్షలను నిజం చేస్తూ కూటమి ప్రభుత్వం పరిపాలన కొనసాగించడం జరుగుతుందన్నారు.రాబోయే కాలంలో మరిన్ని అభివృద్ధి,సంక్షేమ పథకాలు అమలు చేస్తూ నియోజకవర్గాన్ని అగ్రగామిగా అభివృద్ధి పరుస్తానన్నారు.కూటమి ఏడాది పాలన సందర్భంగా తల్లికి వందనం పథకం అమలు చేయడం గర్వకారణం అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన సమన్వయ కర్త మేడిశెట్టి బాబీ,రాష్ట్ర టిఎన్టియుసి ఉపాధ్యక్షులు వెన్నా శివ,కూటమి నాయకులు యాళ్ల జగదీష్,కొమ్ముల కన్నబాబు,పర్వత సురేష్,జ్యోతుల పెదబాబు,గొంతిన సురేష్,యర్రాబత్తుల గోవిందు నాయుడు,మంతెన వెంకటరమణ,బొదిరెడ్డి గోపి, పంచాది వీరబాబు,సూర్నీడి సురేష్,కీర్తి సుభాష్,బస్సా మహాలక్ష్మి ప్రసాద్,సోమరౌతు చంద్రమౌళి, లెక్కల రాము,పెంటకోట మోహన్, కరణం సుబ్రహ్మణ్యం,రామకుర్తి కామేష్,గంగిరెడ్ల మణికంఠ,సూతి ప్రభాకర్,బుద్ధ ఈశ్వరరావు,బుద్ధ సూర్యప్రకాష్,పలివెల శ్రీనివాస్,పెద్ద ఎత్తున కూటమి నాయకులు, మహిళా నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాభూమి

రాజమహేంద్రవరం

## మధ్యాహ్న భోజన పథకానికి సన్నబియ్యం ప్రారంభం

ప్రజాభూమి అమలాపురం



రాష్ట్ర ప్రభుత్వం అత్యం త ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మధ్యాహ్న భోజనం పథకానికి సన్న బియ్యం పంపిణీ జిల్లా పౌరసరఫ రాల అధికారి అడపా ఉదయభాస్కర్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం లాంఛనంగా ప్రారంభిం చారు. డిప్యూటీ ఈవో ప్రధానోపాధ్యాయులుఇతర బోధన సిబ్బంది హాజరైన ఈ కార్యక్రమం లో కూలీ పనులకు వెళ్లే వారి పిల్లల ఆరోగ్యాన్ని దృష్టి లో పెట్టుకునిరాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన పోషకాహార భోజనాన్ని అందిస్తుందని అయితే ఆ భోజనంలో బియ్యం నాణ్యత సరిగా లేక ఎక్కువ మంది భోజనం చేయడం లేదని ప్రభు త్వం గుర్తించిందని దీనికి పరిష్కారంగా సన్న బియ్యం సరఫరా ద్వారా మధ్యాహ్న భోజనం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింద న్నారు. ఆ మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు సంక్షేమ హాస్టళ్లు వెరసి 1534 ప్రభుత్వ పాఠశాలలు 62 సంక్షేమ హాస్టల్లో 9694 ప్యాకెట్ ఒక ప్యాకెట్ కి 25 కిలోల చొప్పున అందజేయడం జరిగిం దన్నారు. ఇప్పుడు నాణ్య మైన సన్న బియ్యం తో పెడుతున్నం దువల్ల విద్యార్థులంతా ఖ చ్చితంగా స్కూల్లోనే భోజనం చేయాలన్నారు ప్రభుత్వం సమతుల్య పోషకాహారంగా అంది స్తున్న ఆహారపు యొక్క ప్రయోజనాలను విద్యా ర్థులందరూ అందుకోవాల ని ఈ సందర్భంగా డిఎస్ ఓ కోరారు. విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కూడా పిల్లలకి స్కూల్లో అందించే నాణ్యమైన ఆహారం రాగిజావ చిక్కి ఇటువంటివన్నీ ఎంతో ఉపయోగకరమని బోధిం చి పదార్థాలన్నీ స్వీక రించేలాగా చేయాలని చెప్పారు. డిప్యూటీ ఈవో మరియు ప్రధానోపాధ్యా యులు ఈ కార్యక్రమాన్ని పూర్తిగా విజయవంతం చేయాలన్నారు. పిల్లలకు సరైన విధంగా మార్గదర్శ కత్వం వహించి నూటికి నూరు శాతం పిల్లలు సంతృప్తిగా ఆరగించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## గొల్లవిల్లి సిఎస్ఎం కాలేజి విద్యార్థి గోసంగి రమ్యకు ప్రతిభా పురష్కారం

ప్రజాభూమి అమలాపురం



చిక్కం సత్తిరాజు మెమోరియల్ కాలేజి లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న గోసంగి రమ్య వేయికి 971 మార్కులు సాధించి రాష్ట్ర ప్రభుత్వ ప్రతిభా పురష్కారం షైనింగ్ స్టార్ 2025 అవార్డు కలెక్టర్ చేతుల మీదుగా అందుకుంది. ఈ సందర్భంగా గురువారం కళాశాల సిబ్బంది అధ్యాపకులు రమ్యను అభినం దించి సత్కరించారు. మారుమూల గ్రామంలో కళాశాలకే కీర్తి ప్రతిష్టలు పెంచిందన్నారు. ఈకార్యక్రమంలో చైర్మన్ చిక్కం ఉమా మహేశ్వర రావు వైస్ చైర్మన్ నిమ్మకాయల సూర్యనారాయణ మూర్తి కరస్పాండెంట్ చిక్కం వెంకటేశ్వర రాజేంద్ర ప్రసాద్ కోశాధికారి మోటూరి సుబ్రహ్మణ్యం సిబ్బంది కంచుమర్తి బాలజీ తోకల దుర్గా ఈశ్వర రావు ఇతర సిబ్బంది పాల్గొన్నారు

## ఏడాది పాలనతో సంబరాలు నిర్వహించిన టిడిపి శ్రేణులు

ప్రజాభూమి అమలాపురం



కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి అయిన సందర్భంగా అమలా పురం గడియార స్తంభం సెంటర్లో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి బాణా సంచాకాల్చి సంబరాలు జరిపారు. అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు కేక్ కటింగ్ చేసారు. ఏడాదిలో నియో జకవర్గంలో తాను ప్రభుత్వంద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. అన్నిగ్రామాలనుండి టిడిపికి చెందిన కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొ న్నారుఈ కార్యక్రమంలో డిసిఎం ఎస్ చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ సత్తిబాబురాజు తిక్కిరెడ్డి నేతాజీ, దేవరపల్లి వీరేష్ కుమార్, మల్లుల పొల్లయ్య కర్రి దత్తుడునల్లా స్వామి, పిచ్చుక శ్యామ్, రాజులపూడి భీముడు, బండారు వెంకన్నబాబు, దంగేటి శ్రీను, దేవరపల్లి శాంతి కుమార్, పెయ్యల దుర్గారావు చీకట్ల ఏసు మట్టా మహాలక్ష్మి అధికార జయలక్ష్మి పాల్గొన్నారు

## శుక్రవారం శనివారం యోగాంధ్ర మాక్ డ్రిల్

### జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా కె. వెంకటేశ్వర రావు

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

యోగాంధ్రలో భాగంగా జిల్లా యంత్రాంగం 13.6.25 మరియు 14.6.25 ఉదయం 5:30 గంటలకు రాజమహేంద్రవరంలోని ఆర్ట్స్ కళాశాల సమీపంలో యోగ్యాంధ్ర మాక్ డ్రిల్ నిర్వహించబడునని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా కె. వెంకటేశ్వర రావు గురువారం ఒక ప్రకటన లో తెలియ చేశారురాజమండ్రి అర్బన్‌లోని యూపీహెచ్ సి ల పరిధిలోని అన్ని వైద్య అధికారులు, పారామెడికల్ సిబ్బంది మరియు ఆశలు ఈ కార్యక్రమానికి హాజరు కావలెనన్నారు. యోగంద్రా కార్యక్రమం విజయవంతం కావడానికి వైద్య ఆరోగ్య శాఖ వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, ప్రోగ్రామ్ అధికారులు పట్టణ సిబ్బందితో సమన్వయం చేసుకోవలెనని పేర్కొన్నారు. స్థానిక ఆర్ట్స్ కళాశాల సమీపంలో గ్రాంట్ ట్రంక్ రోడ్డు, ఆర్ట్స్ కళాశాలలో ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేయాలని కోరారు.

## యోగంధ్రా మాక్ డ్రిల్ కు సంబంధించిన పూర్తి స్థాయిలో జూన్ 14 నాటికి సన్నద్ధం కావాలి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



జిల్లా వ్యాప్తంగా గుర్తించిన ప్రాంతాల్లో పెద్ద సమూహాలతో యోగా సాధన కార్యక్రమం నిర్వహించాలి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదేశించారు. తూర్పుగోదావరి జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులతో గురువారం జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమం లో పెద్ద ఎత్తున ప్రజల్ని, అన్ని రంగాలు వారిని భాగస్వామ్యం చేస్తూ, విజయవంతంగా యోగా సాధన చేయాలని పేర్కొన్నారు. ఇప్పటికే వివిధ రంగాల వారితో యోగా సాధన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 7 లక్షల 80 వేల మంది తో జూన్ 21 వ తేదీన యోగా సాధన చేయాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు పేర్కొన్నారు. జిల్లాలో 7 వేల ప్రాంతాల్లో యోగా సాధన కార్యక్రమం చేపట్టవలసి ఉందన్నారు. పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిని ప్రతి ప్రాంతానికి ఒక యోగా గురువు ను మ్యాపింగ్ చేస్తూ వివరాలు ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారి, తహశీల్దార్లు, మండల అభివృద్ధి అధికారులు యోగాంధ్ర లో నమోదు విషయంలో రానున్న రెండు రోజులు ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. ఇప్పటి వరకు 5 లక్షల 80 వేల మంది పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. డి ఆర్ డి ఎ 30 వేలు , డ్వామా 30 వేలు, మెప్మా, పరిశ్రమలు, రవాణా, పాఠశాల విద్యా, ఇంటర్, డిగ్రీ విద్యార్థులు వివరాలు యోగాంధ్ర లో నమోదు చేసుకునేలా మాస్ క్యాంపెనింగ్ చేపట్టాలన్నారు. గ్రామ, మండల, గ్రామ పంచాయతీ, సచివాలయాలలో, ముఖ్య కూడళ్లలో మాస్ యోగా సాధన కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. నన్నయ్య యూనివర్సిటీ, గేట్, మెడికల్ కాలేజీ, ఇతర విద్యాలయాలు ఆధ్వర్యంలో ప్రత్యేక యోగా సాధన కార్యక్రమం నిర్వహించాలని, ఆమేరకు చర్యలు తీసుకోవాలన్నారు. గురువారం సాయంత్రం 6 గంటలకి 6 లక్షల 40 వేల మంది తూర్పు గోదావరి జిల్లా లో నమోదు చేసుకున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు పేర్కొన్నారు. రేపటి నుండి స్కూల్స్ ప్రారంభించనున్న దృష్ట్యా 5 వ తరగతి, ఆ పై పిల్లల వివరాలను యోగాంధ్ర లో నమోదు చెయ్యాలని , అదే విధంగా ఇంటర్ మీడియట్ విద్యార్థులను నమోదు చేయడం పై సమన్వయ చేసుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో ఎన్రోల్మెంట్ కోసం జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి ఎల్ అప్పల కొండ నోడల్ అధికారి గా నియమించినట్లు తెలిపారు. యోగ సాధన చేసిన వీడియో, ఫోటో క్లిప్స్ కూడా ఎప్పటికప్పుడు వెబ్సైట్ లో నమోదు చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ప్రముఖ ప్రాంతాల్లో యోగాంధ్ర కార్యక్రమం డ్రోన్ టెక్నాలజీ ద్వారా రికార్డ్ చెయ్యాల్సి ఉంటుందన్నారు. అందుకు సంబంధించి ఆయా ప్రభుత్వ శాఖలకు సంబంధించి ముందస్తుగా సిద్ధం చేసుకోవాలని కోరారు.

## ఏడాదిలో జిల్లాలో అభివృద్ధి కే అధిక ప్రాధాన్యత: కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్

ప్రజాభూమి అమలాపురం



నూతన ప్రభుత్వం ఏర్పడిన తరువాత జిల్లాలో అభివృద్ధిపనులకే ప్రాధాన్త కల్పించినట్లు అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ స్పష్టం చేసారు. కూటమి ప్రభుత్వం ఏడాది గడిచిన సంద ర్భంగా జిల్లాలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను గురువారం ఆయన వివరించారు.

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో అన్ని పెన్షన్లు కేటగిరీ వారీగా గత గవర్నమెంట్ 18 కేటగిరీ లలో మార్చి 2024 వరకు ప్రతి నెల 2,45,135 మంది పింఛనుదారులకు రూ 71,33,33,000లు మంజూరు చేయగా ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన ప్పటి నుండి ది. ఏప్రిల్ 2024 జూన్ 2025 వరకు 28 కేటగిరీలలో ప్రతి నెల 2,35,860 మంది పింఛనుదారులకు రూ 101,15,69,5000 పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు దీపం-2 కింద, ఉజ్వల పథకం లబ్ధిదారులు కేంద్ర ప్రభుత్వ సబ్సిడీ మొ త్తాన్ని రూ.310/- తగ్గించిన పిమ్మట మరల లబ్ధిదారుడు చెల్లించిన సిలిండర్ ధర 831.50లు సబ్సిడీగా చెల్లించిన 48 గంటల లోపల లబ్ధిదా రులు ఖాతాకు జమ అవుతుందన్నారుఆధార్ అప్డేట్ కాకపో వుట, బ్యాంక్ అకౌంట్ లింకు లేకపో వుట, ఎంపీసీఐ లింకు లేక పోవుట మొదలైన దీపం వైఫల్య కేసులకు సంబంధించి, రిమార్కో కూడిన వినియోగదారుల జాబితాలను సంబంధిత ఎల్పిజి ఏజెన్సీలకు వారా నికోసారి వినియోగదారు లతో తదుపరి సరిదిద్దడం కోసం పంపడం జరుగు తుందన్నారు. రహదారులు మరియు భవనములు శాఖ జిల్లాలో 159 పనులతో గుంతలు రహిత కార్యక్రమానికి గాను ప్రభుత్వం రూ 38 కోట్ల లు కేటాయించారనీ దీనితో 643.29 కి.మీ మేర ప్రధాన జిల్లా రోడ్లు మరియు రాష్ట్ర రహదా రుల మరమ్మత్తు పనులు పూర్తి చేయబడినవనీ, 2 బ్రిడ్జి పనులకు గానురూ.4.00 కోట్లలతో పనులు జగుగుచున్న వనీ మరియు రెండు రోడ్ పనులకు గాను నాబార్డ్ నిధులతో రూ.4.22 కోట్లు మంజురయ్యి టెండర్ దశలో వున్నాయన్నారు జిల్లా పౌర సరఫరాల సంస్థ జిల్లాలో ధాన్యము సేకరణ ద్వారా ఖరీఫ్ రబీ సీజన్లోకనీస మద్దతు ధరలు కల్పిం చడం జరుగుతుంద న్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్నం పడి భోజన పాఠశాలలు మరియు హాస్టళ్లకు నాణ్యమైన సన్న బియ్యం పంపిణి ప్రారంభించినట్లు చేస్తు న్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సూచన ల ప్రకారం, పౌరసరఫరాల కార్పొరేషన్ లిమిటెడ్ వారు పాఠశాలలు, హాస్టళ్లకు మధ్యాహ్న భోజనం, సంక్షేమ పథకాల కింద 25 కిలోల సంచులలో నాణ్యమైన సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తోందన్నారు పౌరస రఫరాల శాఖగోడౌన్లో జిల్లాకు ప్యాకింగ్ యూనిట్లశ్రీ తిరుమల ఎంటర్ప్రైజెస్ను నియమించిందన్నారు

జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ద్వారా వివిధ పథకాలలో చేప ట్ట బడ్డాయన్నారు. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన లో 2 పనులు రూ. 13. 52 కోట్లు అంచనా విలువ తో చేపట్టి 16.12 కి మీ పొడవుతో పూర్తికాబడి నవన్నారు, రూ. 11.29 కోట్లు ఖర్చు అయిన ద న్నారు ఎస్ డి ఎం ఎఫ్ పథకంలో 3 పనులు రూ. 4.40 కోట్లు అంచనా విలువతో చేపట్టి 7.30కి మీ పొడ వుతో పూర్తికాబడిందన్నారు .నాబార్డ్ ద్వారా12 పనులకు రూ. 20.43 కోట్లు అంచనా విలువతో 27.01 కి మీ పొడవునా మంజూరు కాబడి టెండర్ దశలో ఉన్నాయన్నారు. మహత్మ గాంధి ఎన్ ఆర్ జి ఎస్ సి సి రోడ్లలో 1172 పనులు రూ. 100.01కోట్లు అంచనావిలువతో మంజూరు అయినవనీ, 924 పనులు 121.2 కి మీ పొడవుతో పూర్తి చేయబడి రూ. 55.27 కోట్లు ఖర్చు కాబడిందన్నారు. అదే విధంగా బి టి రోడ్లు:-పథకం లో 25 పనులు రూ. 9.57 కోట్లు అంచనా విలువతో మంజూరు అయినవి. 13 పనులు 6.39 కి మీ పొడవుతో రూ. 2.39 కోట్లు ఖర్చుపూర్తి కాబడినవన్నారు. ఈ పథకంలో 49 పనులు రూ. 9.79 కోట్లు అంచనా విలువతో మంజూరు అయినవనీ. 16 పనులు 10.33 కిమీ పూర్తికాబడి రూ. 1.82 కోట్లు ఖర్చు కాబడిందన్నారు.

## యోగాంధ్ర పై పాటలు, కవితలు, డాక్యుమెంటేషన్ పై పోటీలు: తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో పోటీలు

**పాటల పోటీలో విజేతలకు లక్ష నగదు పురస్కారం**

**దరఖాస్తులకు ఆహ్వానం జూన్ 13వ తేదీ సాయంత్రం వరకు అవకాశం**

**డీఈవో ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరణ ప్రత్యేక ఏర్పాట్లు**

**- జాయింట్ కలెక్టర్ , యోగాంధ్రా జిల్లా నోడల్ అధికారి ఎస్ చిన్న రాముడు**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



యోగేంధ్ర పై ప్రజల్లో మరింత బిత్రు స్థాయిలో అవగాహన చైతన్య కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర పై పోటీలను నిర్వహించడం జరుగుతోందని జిల్లా జాయింట్ కలెక్టర్ జిల్లా యోగాంధ్ర నోడల్ అధికారి ఎస్ చిన్న రాముడు గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. పోటీలలో పాల్గొనే విభాగాలలో పాటలు , కవితలు , డాక్యుమెంటేషన్ పై పోటీలను నిర్వహిస్తున్నా మన్నారు. పాటలు విభాగంలో పాల్గొనే వారికి లక్ష రూపాయల నగదు పురస్కారం, అదేవిధంగా కవితలు, డాక్యుమెంటేషన్ విభాగంలో పాల్గొనే విజేతలకు రూ.50 వేల రూపాయలు చొప్పున నగదు పురస్కారం అందజేయడం జరుగు తుందన్నారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దరఖాస్తులు అందజేయడం కోసం జూన్ 13 వ తేదీ వరకు అవకాశం ఉందని, వొచ్చిన దరఖాస్తులను జూన్ 14 వ తేదీ న రాష్ట్ర ప్రభుత్వంకు పంపడం జరుగుతుందని పేర్కొన్నారు. తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల విజేతలను రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన పోటీల నుంచి ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.

మూడు భాషల్లో యోగాంధ్ర పై పాటలు, కవితలు, డాక్యుమెంటేషన్ పై పోటీలలో పాల్గొనే ఆసక్తి కలిగిన వారు ఎం.వి.సుబ్రహ్మణ్యం , హెడ్ ??మాస్టర్ ఎస్ కే వి టి ఉన్నత పాఠశాల, రాజమహేంద్రవరం వారికి జూన్ 13 వ తేదీ శుక్రవారం సాయంత్రం 5 గంటల లోగా అందచేయాలని పేర్కొన్నారు.

## నారాయణపురంలో ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం

**తూర్పుగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్ శ్రీలక్ష్మి**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం




తూర్పు గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జ్ ఎన్.శ్రీ లక్ష్మి ప్రపంచ బాల కార్మిక వ్యవస్థ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా స్థానిక నారాయణపురం సచివాలయం నందు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన పై న్యాయ విజ్ఞాన సదస్సు గురువారం నిర్వహించారు. 6 నుండి 14 ఏళ్ల వయస్సు ఉన్న పిల్లలకు ఉచిత నిర్బంద విద్య పొందడం వారికి రాజ్యాంగం కల్పించిన హక్కు. ఈ వయస్సులో ఉన్న పిల్లలను కార్మికులుగా మార్చడం చట్ట రీత్యా నేరం, అలా చేస్తే కఠిన చర్యలు తప్పవని తెలియజేశారు. పిల్లల భద్రత దృష్ట్యా సంబంధిత అధికారులు, వ్యవస్థలు మరింత పటిష్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. పిల్లలందరికి మంచి విద్య, స్వేచ్ఛగా జీవించే పరిస్థితులను కల్పించడం అందరి బాధ్యత అని న్యాయమూర్తి తెలియజేశారు. పిల్లల కు అందుబాటులో ఉన్న ఉచిత న్యాయ సేవల గురించి వివరించారు, ఎలాంటి న్యాయ సహాయం కావాలన్నా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు తెలియజేయాలన్నారు. వారి సమస్యలను ఎప్పటికప్పుడు సంస్థ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాల కార్మికలను గుర్తించడానికి కొన్ని బృందాలను ఏర్పరచి పట్టణంలోని పలు ప్రాంతాలలో తనిఖీ చేసేందుకు ఆదేశాలు జారీ చేశారు. ఈ తనిఖీలకు సంబంధించిన నివేదికను జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె ఎన్. జ్యోతి , డిస్ట్రిక్ట్ బి.సి వెల్ఫేర్ ఆఫీసర్ బి.శశాంక , రాజమహేంద్రవరం అర్బన్ తాహాసీల్దార్ పి. హెచ్.జి.ఆర్. పాపా రావు , ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ సెక్షన్ ఆఫీసర్ డి. ఎస్తర్ రాణి, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు లలిత , ఏ. విజయ ప్రకాష్ , షెక్ జబీనా , ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డవేలోప్మెంట్ లీగల్ ఆఫీసర్ శ్రీగౌరి , పోలీసు అధికార్లు, లీగల్ డిఫెన్స్ కౌన్సెల్ సభ్యులు, పారా లీగల్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర కళా, సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటాలి

**రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**

**రాజమహేంద్రవరం ఆనం కళాక్షేత్రంలో శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్రం ఆధ్వర్యంలో నిర్వహించిన43వ కళా సమ్మేళం-2025లో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం





కళలకు కాణాచి అయిన సాంస్కృతిక రాజధాని రాజమహేంద్రవరంలోని ఆనం కళాక్షేత్రంలో జరిగే కళారూపాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రదర్శనలను ప్రపంచానికి చాటి చెప్పాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. గురువారం రాజమహేంద్రవరం ఆనం కళాక్షేత్రం నందు 12 జూన్ నుండి 15 జూన్ వరకు శ్రీ రాధాకృష్ణ కళాక్షేత్రం వారిచే నిర్వహించబడుతోన్న "43వ కళా సమ్మేళనం%-%2025" కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. కళా వైభవాన్ని చాటేలా నృత్యరూపకాలు ప్రదర్శించిన పలువురు చిన్నారుల నృత్య ప్రదర్శనలను మంత్రి దుర్గేష్ ఆసక్తిగా తిలకించారు.

ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ రాధాకృష్ణ కళాక్షేత్రం 4 దశాబ్దాలుగా కళారంగానికి , కళామతల్లికి నిరాటంకంగా చేస్తున్న సేవలను కొనియాడారు. నృత్యం చేసిన చిన్నారులను ప్రశంసించారు. ఈ సందర్భంగా కళాకారుడు నారాయణ రావు కృషిని మంత్రి అభినందించారు. ఆయన ప్రతిభా సంస్కృతీ సౌరభాలు కేవలం రాష్ట్రంలోనే కాకుండా ఇటీవల జరిగిన కుంభమేళాలో సైతం ప్రదర్శించి పలువురి మన్ననలు పొందారని గుర్తుచేశారు. 4 రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాలు నిర్విఘ్నంగా సాగాలని ఆకాంక్షించారు. రాజమహేంద్రవరం, రాష్ట్ర కళా సాంస్కృతిక వైభవాన్ని ప్రపంచానికి చాటాలని సూచించారు. ఈ సందర్భంగా చిన్న వయస్సులోనే నారాయణ రావు కూతురు లక్ష్మీ గీతిక కూచిపూడి, భరతనాట్యం, ఒడిస్సి, మోహిని అట్టం వంటి నృత్యాల్లో ప్రతిభ చూపి ఉపరాష్ట్రపతి నుండి అవార్డు అందుకున్నారని మరిన్ని అద్భుత ప్రదర్శనలతో రాష్ట్రపతి అవార్డు సైతం అందుకోవాలని ఆకాంక్షిస్తున్నానని మంత్రి దుర్గేష్ తెలిపారు. శనివారం ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఈ ప్రదర్శనలకు హాజరుకానున్నారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాధాకృష్ణ కళాక్షేత్రం సభ్యులు ఆచారి, భగవాన్, చంద్రశేఖర్, దాసరి ధర్మరాజు, కళాకార్యక్రమ నిర్వాహకులు నాగేశ్వరరావు, నృత్యాన్ని ప్రదర్శించిన చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

## బుధవారం అర్ధరాత్రి దొండగుంట-2 డీ-సిల్టేషన్ రీచ్ వద్ద డ్రెడ్జింగ్ బోట్ సీజ్

### - ఏడీ మైన్స్ పణి భూషణ్ రెడ్డి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



బుధవారం సుమారు రాత్రి 11:30 కి రోజువారీ సాధారణ తనిఖీలో భాగంగా తూర్పు గోదావరి జిల్లా, కొవ్వూరు డివిజన్ లో గల డీ-సిల్టేషన్ ఇసుక రీచ్ లను తనిఖీ చేస్తుండగా, దొండగుంట-2 డీ-సిల్టేషన్ ఇసుక రీచ్ నందు ఇసుకతో కూడిన ఒక డ్రెడ్జింగ్ బోట్ నుండి పోక్లైన్ సహాయంతో ఇసుకను దించుతుండగా అధికారులు గుర్తించి, ఎన్ జి టి నిభందనలు ఉల్లంఘి%శీ%చినందుకు డ్రెడ్జింగ్ బోట్ ను పట్టుకుని సీజ్ చేసినట్లు జిల్లా మైన్స్ అధికారి డి ఫణి భూషణ్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలియచేసారు. ఉల్లంఘనల నేపథ్యంలో తదుపరి చర్యలు నిమిత్తం ఇరిగేషన్ శాఖ వారికి అప్పగించడమైనది. తూర్పు గోదావరి జిల్లా పరిధిలో నిబంధనలకి విరుద్దంగా అక్రమ ఇసుక కార్యకలాపాల్లో ఇప్పటివరకు పాల్గొన్న 10 డ్రెడ్జింగ్ బొట్లను అధికారులు సీజ్ చేసారు. గోదావరి నది మీదుగా నిర్మించిన బ్రిడ్జ్ ల వద్ద నుండి 500 మీ పరిధిలో త్రవ్వకములు చేపట్టిన 24 బొట్లను అధికారులు సీజ్ చేసి, అక్రమ ఇసుక కార్యకలాపాలను అరికట్టే విధంగా చర్యలు చేపడుతున్నారు. సంయుక్త తనిఖీలో జిల్లా గనులు మరియు భూగర్భ శాఖ, రాజమహేంద్రవరం స్థానిక రెవెన్యూ , ఇరిగేషన్ శాఖల వారు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట తహసిల్దార్‌గా దామోదర్ రెడ్డి బాధ్యతలు

ప్రజాభూమి ఒంటిమిట్ట



ఒంటిమిట్ట తహసిల్దార్ గా గురువారం నాడు నూతనంగా బాధ్యతలను చేపట్టిన దామోదర్ రెడ్డి. ఈ నేపథ్యంలో ఒంటిమిట్ట మండలానికి చెందిన టిడిపి నేతలు తహసిల్దార్ కార్యాలయం వద్ద కు చేరుకొని నూతనంగా బాధ్యతలు చేపట్టిన తహసిల్దార్ ను ఘనంగా సత్కరించారు. ఆయన కు శాలువా కప్పి పూలమాలవేసి పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఒంటిమిట్ట మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, స్పెషల్ క్లాస్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్, టిడిపి సీనియర్ నేత ఎస్వీ రమణ, టిడిపి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, ఎం వి రమణ, లాయర్ రామదాసు, కత్తి చంద్ర ఉన్నారు.

# చిన్న కొత్తపల్లి గ్రామములో బడికి తాళాలు

## పాఠశాల గేటు వద్ద బైఠాయించి గ్రామస్తులు నిరసన




ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒంటిమిట్ట మండలం చిన్న కొత్తపల్లి గ్రామంలో ఉన్న బడికి తాళాలు వేసి గ్రామస్తులు నిరసన తెలిపారు ఈ సందర్భంగా గురువారంనాడు గ్రామస్తులు వ రా ట్లా డ ు త ా రా ఎ నో ్న సంవత్సరాలుగా ఒకటో తరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకు తరగతులు నిర్వహించే వారిని, ప్రస్తుతం ఐదు తరగతులకే కుదించడం పట్ల గ్రామస్తుల ఆగ్రహం వ్యక్తం చేశారు. మా పాఠశాలలో ఉన్న పిల్లలను ఇతర పాఠశాలకు ఎలా కలుపుతారని, దాదాపు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న పాఠశాలలకు వెళ్లేటప్పుడు ఏవైనా ప్రమాదాలు సంభవిస్తే ఎవరు జవాబుదారి అని ప్రశ్నించారు. చిన్న కొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో 115 మంది విద్యార్థులు ఉండేవారని అన్నారు. చిన్న కొత్తపల్లి ప్రాథమికోన్నత పాఠశాల దాదాపు 70 సంవత్సరాల నుండి ఉన్నదని అన్నారు. ఏళ్ల తరబడి ఉన్న తరగతులను తొలగిస్తే ఊరుకునేది లేదని, ఆందోళనలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ నేపథ్యంలోస్కూలు యాజమాన్య చైర్మన్ గౌతమి రాజేష్ శ్రీకాంత్ సుబ్బయ్య గ్రామస్తులు మూకంబడిగా పాఠశాల వద్దకు వెళ్లి గేటుకు తాళాలు వేసి నిరసన వ్యక్తి తిరిగి 8 తరగతులు నిర్వహించాలని నినాదాలు చేశారు. కనీసం ఏడవ తరగతి వరకైనా తరగతులను నిర్వహించాలని, లేకపోతే పాఠశాలకు పిల్లలను పంపించమని, టీసీలు కూడా తీసుకోమని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట మండల తాసిల్దారు దామోదర్ రెడ్డి, డీఈవో శంషుద్దీన్, డిప్యూటీ డీఈవో రాజగోపాల్ రెడ్డి, ఎంఈఓ జి వెంకటసుబ్బయ్య , స్కూల్ హెడ్మాస్టర్, ఒంటిమిట్ట ఇన్చార్జి ఎస్సై రఫీ, ఒంటిమిట్ట పోలీసులు రంగ ప్రవేశం గావించారు. ఎంత నచ్చ చెప్పినప్పటికిని వారు వినకపోవడంతో అధికారుల దృష్టికి సమస్యను తీసుకుపోతామని వారికి హామీ ఇచ్చారు. ఒంటిమిట్ట మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు, గ్రామస్తులు అధికారులతో చర్చలు నిర్వహించారు. పాఠశాలలో తిరిగి తరగతులను ఏర్పరిచే వరకు తమ పిల్లలను పాఠశాలకు పంపించమని తెగేసి చెప్పారు. ఈ నేపథ్యంలో చర్చలు విఫలం కావడం కోసం మెరుపు.

# సాయినాధునికి ప్రత్యేక పూజలు-భక్తులకు అన్నదానం

ప్రజాభూమి పులివెందుల టౌన్



పులివెందుల పట్టణంలోని పార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం, సహస్రనామార్చన, ప్రత్యేక అలంకరణ, మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనాన్ని కలిగించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహించడం జరుగుతోందని తెలియజేశారు . అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణలు తొలగింపు :అక్రమ కట్టడాలను స్వచ్ఛందంగా తొలగించాలి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలో దుకాణదారులు నిర్మించు కున్న ఆక్రమ కట్టడాలను మున్సిపల్ అధికారులు పోలీసుల సాయంతో తొలగింపు కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. పట్టణంలోని కడప రోడ్డులో ఉదయం 7 నుంచే రోడ్డుకు ఇరువైపులా ఉన్న అక్రమ కట్టడాలను జెసిబి సహాయంతో తొలగింప చేశారు. కడప ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న దుకాణదారులు రోడ్డును ఆక్రమించుకొని నిర్మాణా లు చేపట్టారు. దీంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుం డడంతో నిర్మాణాలను తొలగించినట్లు కమిషనర్ తెలిపారు అలాగే పట్టణంలోని దుకాణదారులు ఆక్రమించుకున్న కట్టడాలను స్వచ్ఛందంగా తొలగిం చాలని, లేనిపక్షంలో మున్సిపల్ సిబ్బందితో అక్రమ కట్టడాలను తొలగిస్తానని కమిషనర్ రాముడు తెలిపారు. ఇదిలా ఉంటే అధికారులు చిన్నపాటి వ్యాపారస్తులు అయిన తమ మీద ప్రతాపం చూపు తున్నారని, డబ్బు, పలుకుబడి ఉన్న దుకాణాల యజమానులను ఎందుకు హెచ్చరించడం లేదని వారు ప్రశ్నించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్నా కూడా రోడ్డుపై వాహనాలను ఉంచిన, దుకాణాల ముందు వస్తువులను ఉంచు కొని వ్యాపారాలు కొనసాగిస్తున్న వారి జోలికి మాత్రం ఎందుకు పోవడం లేదో అది అధికారులకే తెలియాలి అని, సంబంధిత అధికారులు ఒకరికి ఒక న్యాయం మరొకరి ఒక న్యాయం చేస్తున్నారని ఇది ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించా రు. తమ దుకాణాల వద్ద ఎటువంటి ట్రాఫిక్ సమస్య లేకున్నా కూడా తాము నిర్మించుకున్న కట్టడాలను అధికారులు తొలగించారని వారు వాపోయారు. అలాగే గరండాల్ బ్రిడ్జి వద్ద రోడ్డులో వాహనాలను పార్కింగ్ చేస్తే వారిని మాత్రం పట్టిం చుకోవడం లేదని కొందరు వ్యాపారులు అంటున్నా రు. ఏది ఏమైనాప్పటికీ ట్రాఫిక్ అంతరాయం కలిగించే దుకాణదారులపై చర్యలు తీసుకోవాలని పలువురు అధికారులను కోరుతున్నారు.

# జర్నలిస్టు క్రికెట్ టీంను అభినందించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి పులివెందుల టౌన్



గుంటూరులో జరిగిన రాష్ట్ర స్థాయి జర్నలిస్టుల క్రికెట్ పోటీలలో విజేతగా నిలిచిన కడప జర్నలిస్టుల టీమును కడప పార్లమెంట్ సభ్యులు వైఎస్ అవినాష్ రెడ్డి పట్టణంలోని తన నివాస ప్రాంగణంలో అభినందించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే స్ఫూర్తితో రాబోయే క్రీడలలో కడప జట్టు రాణించాలని ఆయన కోరారు త్వరలో రాష్ట్రస్థాయి జర్నలిస్టుల క్రీడా పోటీలు పులివెందులలో నిర్వహించాలని అందుకు తాను పూర్తిగా సహకరిస్తానని జే సేఫ్ నాయకులకు ఆయన హామీ ఇచ్చారు. వైఎస్ అవినాష్ రెడ్డిని కలిసిన వారిలో జెసాఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమణారెడ్డి జేసాఫ్ రాష్ట్ర సలహాదారులు భూమిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి జిల్లా అధ్యక్షులు సురేంద్ర యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి మిట్టా మాధవరెడ్డి, టీం సభ్యులు షరీఫ్ ,పఠాన్, శేషు,అరుణ్, ప్రభంజన్ రెడ్డి , జయరామకృష్ణారెడ్డి ,జిల్లా గౌరవ అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి శివకేశవరెడ్డి, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చాం

**కేక్ కట్ చేసి స్వీటు పంచిపెట్టిన టిడిపి నాయకులు**

**రాష్ట్ర మజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య ..**

ప్రజా భూమి ఒంటిమిట్ట:



కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన విధంగా సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చడం జరిగిందని రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరవెంకట నరసయ్య అన్నారు. ప్రభుత్వ ఏర్పడిన తర్వాత సంవత్సరకాలం పూర్తయిన సందర్భంగా ఒంటిమిట్ట మెయిన్ బజార్ వై జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన విజయోత్సవ కార్యక్రమంలో ఈరోజు భారీ ఎత్తున నాయకులు కార్యకర్తలు హాజరు కావడం జరిగింది. ఈసందర్భంగా టపాసులు పేల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచడం జరిగింది. మండలంలోని అన్ని గ్రామాల నుంచి వచ్చిన నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇప్పటికే తెలుగుదేశం ప్రభుత్వం పెన్షన్ పథకాన్ని, మూడు సిలిండర్ ఇచ్చే దీపం పథకాన్ని, తల్లికి వందనం పథకాన్ని ప్రారంభించడం జరుగుతుందని, 87 లక్షల మంది తల్లులకు వారి పిల్లలకు లబ్ది కూర్చే విధంగా సుమారు 8 743 కోట్ల రూపాయలను తల్లుల అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని దేశ చరిత్రలో ఈ రాష్ట్రంలోని ఇంత పెద్ద ఎత్తున తల్లికి వందనం పథకాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టిందని ఆ ఘనత చంద్రబాబు నాయుడుకి దక్కుతుందని అన్నారు. ఇకపోతే ఆగస్టు 15 తారీకు నుంచి మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యాన్ని కూడా కల్పించడం జరుగుతుందన్నారు. ఈనెల 21వ తారీఖున అన్నదాత సుఖీభవ పథకం కింద రైతులకు ?7,000 తొలి విడత సహాయ మొత్తంగా ముఖ్యమంత్రి రైతుల ఖాతాల్లో జమ చేయ నున్నారని అన్నారు. అలాగే భార్యాభర్తలు చనిపోతే చనిపోయిన వారి పెన్షన్ మొత్తాన్ని బ్రతికున్న వారికి అందించే విధంగా ముఖ్యమంత్రివర్యులు ఒక ప్రత్యేక జీవో ద్వారా ఈ రాష్ట్రంలో 74 వేల కొత్తగా పెన్షన్లను రెండున్నారని అన్నారు. మొత్తంగా 65 లక్షల మందికి 4000 రూపాయలు చొప్పున పెన్షన్ అందిస్తున్నాం ఏకైక ప్రభుత్వం భారతదేశం వ్యాప్తంగా ఒక్క తెలుగుదేశం ప్రభుత్వం మాత్రమే అందిస్తోందని ఆయన అన్నారు. పోలవరం అమరావతి మీ రెండిటిని పూర్తి చేసి భారతదేశ వ్యాప్తంగా తెలుగుదేశం ప్రభుత్వం మరియు కూటమి యొక్క విశిష్టతను చంద్రబాబు నాయుడు చాటి చెప్పనున్నారని వెంకట నరసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు పామూరు సుబ్రమణ్యం, రాజంపేట పార్లమెంట్ కార్య నిర్వాహక కార్యదర్శి మోదుగుల నర్సింహులు, రాచగూడపల్లి ఎంపిటిసి ప్రతినిధి నల్గొండ సుబ్బారెడ్డి, ఒంటిమిట్ట మాజీ ఎంపీటీసీ రాష్ట్ర కార్యదర్శి శ్రీమతి ఓబినేని సుబ్బమ్మ, అసెంబ్లీ తెలుగు యువత అధ్యక్షులు మునగపాటి వెంకటరమణ రే వీళ్ళ బాలమున్నయ్య గంగ పేరు కృష్ణారెడ్డి మంటపం పల్లి ఎంపిటిసి భాష, మాజీ సర్పంచ్ నారాయణ మలకాటి పల్లె శ్రీనివాస్ రెడ్డి , సంజీవరెడ్డి కృష్ణారెడ్డి, మైనార్టీ నాయకులు ఖాదర్ బాషా మాజీ కో ఆప్షన్ నెంబర్ షేక్ అజ్మతుల్లా సత్తార్ బిసి నాయకులు వెంకటేష్ మధు మఠం రాజు మాధవరం సోమ నారాయణ, అన్ని గ్రామాల నుంచి కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కూటమి, ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా సంబరాలు

ప్రజా భూమి ఒంటిమిట్ట:



ఒంటిమిట్ట మండల పరిధిలోని టిడిపి నేతలు ఒంటిమిట్ట మండల అధ్యక్షులు గజ్జల నరసింహారెడ్డి, స్పెషల్ క్లాస్ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ ఎస్ వి రమణ, టిడిపి ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి బొబ్బిలి రాయుడు ఆధ్వర్యంలో గురువారం రెండవ అయోధ్యగా పేరుగాంచిన ఒంటిమిట్ట కోదండ రామాలయం వెనుక గల టిడిపి జెండా వద్ద రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా సంబరాలు జరుపుకున్నారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఏడాది పాలనపై విజయోత్సవ శు భాకాంక్షలు తెలియజేశారు. వారు మాట్లాడుతూ టిడిపి అధినేత నారా చంద్రబాబు మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి అంశంపై ప్రత్యేక దృష్టి సాగిస్తున్నారని అన్నారు. ఇప్పటికే ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, వృద్ధాప్య పింఛన్ల పంపిణీ హామీలను నెరవేర్చారన్నారు. ప్రస్తుతము తల్లికి వందనం పథకం కింద ఒక్కో పిల్లవాడికి 15వేల రూపాయల చొప్పున ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి పంపిణీ చేస్తున్నారని అన్నారు. ఆగస్టు నుండి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కూడా కల్పించడం జరుగుతుందని వారు వెల్లడించారు. అన్ని హామీలను నెరవేరుస్తూ అన్ని రాష్ట్రాలలో కెల్లా తెలుగుదేశం ప్రభుత్వం ముందంజలో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ కార్యదర్శి రాష్ట్ర బి రామదాసు, బీసీ సెల్ టిడిపి అధ్యక్షులు ఎన్ వి రమణ, మండల ఉపాధ్యక్షులు మౌలాలి, మాజీ సర్పంచ్ భాష, మండల తెలుగు రైతు అధ్యక్షులు చామసుబ్బారెడ్డి, ఒంటిమిట్ట గ్రామ కమిటీ అధ్యక్షులు పి సుబ్బరాయుడు, మండల ప్రధాన బీసీ సెల్ కార్యదర్శి మాజీ సర్పంచ్ నర్సింలు లక్ష్మిరెడ్డి, పెన్న పేరూరు సర్పంచ్ లక్ష్మీనరసయ్య, చంద్రపాలెం చిన్నారి, కాటిక వెంకటరమణ, అప్పయ్య, ఐవారయ్య, శివ, రమేష్, వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు, శ్రీకాంత్, మాజీ సర్పంచ్ శ్రీహరి, కూటమి నాయకులు చెరువు చైర్మన్ గంగిరెడ్డి, బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు భాను ప్రకాష్ రాజు, రామ సుబ్బారెడ్డి, ఒంటిమిట్ట నాయకులు ఏవి సుబ్బయ్య, రాజారెడ్డి, రామాంజనేయులు, కత్తి ఐవరయ్య, కత్తి చంద్ర, నరసింహులు, విష్ణు, నాగరాజా, మస్తాన్, శివశంకర్, శంకర్ రాజు, ప్రసాద్, శివ, పుల్లయ్య, రాయిని వెంకటరమణ, పెంచలయ్య, నరసయ్య, వెంకటసుబ్బయ్య, నరేష్, రోశయ్య, మల్లేశు యాదవ్, పిచ్చి యాదవ్, నాగరాజు, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర అభివృద్ధి పయనంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోంది

**ఇచ్చిన మాటను నెరవేర్చుకుంటు పోతున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం**

**మాజీ పట్టణ అధ్యక్షుడు మద్దూరు వెంకటరామిరెడ్డి**

ప్రజాభూమి, పులివెందుల



సుస్థిర అభివృద్ధి పయనంలో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని, ఇచ్చిన మాటను నెర వేర్చుకుంటు పోతున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వ మని, ఎన్ని ఒడిదుడుకులు ఉన్న ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడమే కూటమి లక్ష్యమని టిడిపి మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణపల్లె వెంకటరామిరెడ్డి అన్నారు. గురువారం ఆయన నివాసంలో విలేక రులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నిక లకు ముందు ఇచ్చిన హామీలను ఒకటి ఒకటి నెరవేర్చుకుంటూ పోతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయిందని ఆయన అన్నారు. ఏడాదిలోనే 3000 పెన్షన్ను 4000 రూపాయలు పెంచిన ఘనత కూటమి ప్రభుత్వం అన్నారు. వికలాంగు లకు 4000 నుండి 6000 పెంచిన ఘనత కూటమి ప్రభుత్వం అన్నారు. మహిళలకు ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ లను కూటమి ప్రభుత్వం ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 190 అన్న క్యాంటీలను పునరుద్ధరించిందన్నారు .గీత కార్మికు లకు మద్యం షాపులను ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వందే అన్నారు. చేనేత కార్మికులకు 200 యూనిట్లు కరెంటు ఉచితంగా ఇవ్వడం జరిగింద న్నారు. ధూప దీప నైవేద్యాలకు గత ప్రభుత్వంలో ఐదు వేలు ఇస్తే చంద్రబాబు నాయుడు అధికారం లోకి వచ్చిన వెంటనే 10 వేల రూపాయలు ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వం అన్నారు. అర్చకులకు పదివేల నుండి 15 వేల రూపాయలు చేసిన ఘనత కూడా కూటమి ప్రభుత్వం అన్నారు.ఇంటిలో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం కింద 15000 రూపాయలు ఇచ్చే కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం మొదలుపెట్టిందన్నారు. ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కూడా అందుబాటులోకి కూటమి ప్రభుత్వం తెచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రం అప్పుల్లో ఉన్న ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్న ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. తొందరలో ఇచ్చిన పథకాలు అన్నిటిని కూటమి ప్రభుత్వం అమలు చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు.

# టైక్వాండోలో కడప జిల్లాకు ద్వితీయ ఛాంపియన్షిప్

ప్రజాభూమి పోరుమామిళ్ల :



అనంతపురం జిల్లా తాడిపత్రిలో ఈనెల 10, 11 మరియు 12వ తేదీలలో జరిగిన రాష్ట్రస్థాయి టైక్వాండో పోటీలలో పోరుమామిళ్ల క్రీడాకారులు మంచి ప్రతిభను చూపి 5 బంగారు పతకాలు 7 రజత పతకాలు 5 కాంస్య పతకాలు సాధించినారు అని మాస్టర్ నాయబ్ రసూల్ తెలిపారు

**బంగారు పథకాలు సాధించిన క్రీడాకారులు**

నదీష్. తారక్. ఆఫ్రిన్. మాధవి లత. తస్లీమా బంగారు పతకాలు సాధించిన క్రీడాకారులు ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని హరిద్వార్ లో జరుగు జాతీయ స్థాయి టైక్వాండో పోటీలలో పాల్గొనుటకు అర్హత సాధించారు ఈనెల 23,24, మరియు 25 తేదీలలో జరుగును

రజత పతకాలు సాధించిన క్రీడాకారులు హుస్సేన్, అబూబకర్, హవీష్, నయీమ్, సాజిద్, ఫర్మాన్, తస్మిక.

**కాంస్య పతకాలు సాధించిన క్రీడాకారులు**



:అజీజ్, శ్రీనిజ్, ఫయుం లోక్షిత పథకాలు సాధించిన క్రీడాకారులకు కడప జిల్లా టైక్వాండో ప్రెసిడెంట్ బి, శివ శంకర్ రెడ్డి మాస్టర్ నాయబ్ రసూల్ అభినందించారు ఈ ఈ పోటీలకు రెఫరీలుగా పోరుమామిళ్లకు చెందిన రోషన్ మరియు నయీమ్ పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు నరసింహ ప్రసాద్ , ఉస్మాన్, సుభాష్, ఆంజనేయులు, బాలు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్

ప్రజాభూమి, వేంపల్లె



పులివెందుల పట్టణంలోని ఉర్దూ షాధిఖానా లో జనసేన పార్టీ యువ నాయకుడు షరీఫ్ వివాహ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వివాహ మహోత్సవానికి పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నేత, ఛలో పిఠాపురం సమన్వయకర్త అయిన డా.దాసరి రవిశంకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదిం చారు. ఈ సందర్భంగా దాసరి రవిశంకర్ మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయడంలో తమతో పాటు యువత భాగస్వామ్యం కూడా ఉందని చెప్పారు. కార్యకర్తలే పార్టీకి పట్టు కొమ్మలని, నేడు ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామ పంచాయతీలు అభివృద్ధి పథంలో నడిపేందుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నడుం బిగించారని చెప్పారు. తమ పార్టీ అధ్యక్షుడు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ లక్ష్య సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయికుమార్, గంగుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు

# పశు సంవర్ధక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు

ప్రజాభూమి, పులివెందుల

పశుసంవర్ధక రంగంలో విప్లవాత్మకమైన మార్పులు చోటు చేసుకున్నాయని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి పేర్కొన్నారు. 2025 సంవత్సరానికి సంబంధించి వార్షిక ప్రగతిని పశుసంవర్ధక శాఖ అధికారులు గురువారం ఆమె నివాసానికి వెళ్లి వివరించారు. ఈ సందర్భంగా అధికారులతో కలిసి ఆమె బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంగేశ్వర రావు, డాక్టర్ సుబ్బరాయుడు, పారమెట్స్, సురేష్, బాలకృష్ణ ,ఇమ్రాన్,నాగా నాయక్,వలి , తదితరు లు పాల్గొన్నారు.



ప్రజాభూమి



## బ్యాంకు ఉద్యోగాలకు ఎంపికైన నేతాజీ ఇన్స్టిట్యూట్ విద్యార్థులు

ప్రజాభూమి మార్కాపురం



గోళ్ళ లక్ష్మీ వెంకట రాకేష్ మేడిగ గణేష్ కుమార్

మార్కాపురం భారతీయ స్టేట్ బ్యాంక్ బుధవారం రాత్రి విడుదల చేసిన క్లర్క్ ఉద్యోగాల తుది ఫలితాలలో మార్కాపురం పట్టణం లోని నేతాజీ ఇన్స్టిట్యూట్ అఫ్ కాంపిటీటివ్ ఎగ్జామ్స్.( ఎన్ ఐ సి ఈ) నందు శిక్షణ పొందిన గోళ్ళ లక్ష్మీ వెంకట రాకేష్ ( రోల్ నంబర్ : 3321003331) క్లర్క్ ఉద్యోగానికి మరియు మేడిగ గణేష్ కుమార్ (రోల్ నంబర్:1191000802 ) యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు లోకల్ బ్యాంక్ ఆఫీసర్ ( ఎల్ బి ) ఉద్యోగానికి ఎంపికైనట్లు సంస్థ గౌరవ సలహా దారులు కాశిరెడ్డి తెలిపారు. వీరిలో గణేష్ కుమార్ నాన్ మ్యాథ్స్ విద్యార్థి అయినప్పటికీ బ్యాంక్ మేనేజర్ స్థాయి ఉద్యోగం సాధించడం విశేషం. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉద్యోగం సాధించిన అభ్యర్థులకు కు ఇన్స్టిట్యూట్ అధ్యాపక బృందం తారకబ్రహ్మం, శేషు, గౌతమ్, ఫణికుమార్, ఫణింద్ర రెడ్డి,వీరభద్రారెడ్డి,రమణారెడ్డి,రాజశేఖర్ అభినందనలు తెలిపారు

## విద్యార్థులకు పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్‌లు పంపిణీ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని 16 బ్లాక్ బాపూజీ కాలనీలో గల మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలో గురువారం సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర స్కూల్ యూనిఫాములను, పుస్తకాలను మార్కాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ ఇస్మాయిల్, 16 వార్డ్ కౌన్సిలర్ దారివేముల హర్షిత బాబి, కోఆప్షన్ సభ్యులు మయూరి కాసింలు శుక్రవారం పంపిణీ చేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న స్కూల్ యూనిఫామ్ ,పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థులు బాగా చదివి పాఠశాలకు మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని వారు అన్నారు, అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజన పథకాన్ని విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసిచైర్మన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవికుమార్, శేషయోగయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హనుమంత వాహనంపై శ్రీరామావతారం లో భక్తులకు కటాక్షం

ప్రజాభూమి, రామచంద్రపురం



తిరుమల తిరుపతి అనుబంధ ఆలయమైనఅప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం 8.00 గం.లకు లకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారు హనుమంత వాహనంపై శ్రీ రామావతారం అలంకారంలో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి భక్తులను అనుగ్రహించారు. ఉదయం 08.00 గంటలకు హనుమంత వాహనసేవ ప్రారంభమైంది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. మధ్యాహ్నం 3.00 - 4.00 గం.ల మధ్య పుణ్యహం, వసంతోత్సవం నిర్వహించారు. వాహన సేవలో టిటిడి డిప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, ఏఈవో శ్రీ దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీమతి శ్రీవాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు,భక్తులు పాల్గొన్నారు.

## రావిళ్ళ కృష్ణమ్మ నాయుడు పార్టీ దేహానికి నివాళులర్పించిన పులవర్తి వినీల్

ప్రజా భూమి, రామచంద్రపురం



రామచంద్రాపురం మండలం కమ్మకండ్రిగ గ్రామంలో మండల తెలుగు యువత అధ్యక్షులు వెంకటేశ్వర ప్రసాద్ మామగారు రావిళ్ల కృష్ణమ్మ నాయుడు మృతికి సంతాపం తెలియజేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని గారి కుమారుడు పులివర్తి వినీల్ బాబు.రావిళ్ళ కృష్ణమ నాయుడు పార్థివదేహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించి... వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన పులివర్తి వినీల్ బాబు. మండల అధ్యక్షుడు తిరుమలరెడ్డి, సీనియర్ నాయకులు జనార్దన్ చౌదరి , కూటమి నాయకులు , కార్యకర్తలు కృష్ణమ్మ నాయుడు పార్థివ దేహానికి నివాళులర్పించారు.

## నేటికీ కూటమి ప్రభుత్వం ఏడాది పూర్తి అయిన సందర్భంగా బైక్ ర్యాలీ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురంలో కూటమి శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆధ్వర్యంలో శ్రీ అల్లూరి పోలేరమ్మ దేవస్థానం నుండి సప్తగిరి లార్జ్ సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను సంవత్సరకాలంలో అమలు చేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధిలో సీఎం చంద్రబాబు కీలక పాత్ర పోషిస్తున్నారని అభిప్రాయపడ్డారు. సీఎం పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు జరుగుతుండగా, మార్కాపురంలో ఈ భారీ ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది అని ఎమ్మెల్యే కదా అన్నారు ఈ కార్యక్రమంలో. జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ బిజెపి నాయకులు పివి కృష్ణారావు బైక్ ర్యాలీలో పాల్గొన్నారు

## సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లు పంపిణి

ప్రజాభూమి, రామచంద్రపురం



పాఠశాలలు గురువారం నుంచి పునః ప్రారంభం కావడంతో విద్యార్థిని విద్యార్థులు పాఠశాలలకు హాజరయ్యారు, రామచంద్రపురం మండలం కమ్మపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి చినబాబు కూటమి ప్రభుత్వం ప్రారంభించిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర పథకం పేరిట విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు,రాత పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలలు ప్రారంభమైన మొదటి రోజునే యూనిఫాం,పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని ఆదేశాలతో అన్ని పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ పంపిణీ చేశామని తెలిపారు,తల్లికి వందనం పథకం అన్ని విద్యార్థినీ విద్యార్థుల తల్లుల ఖాతాలో నగదు జమ అవుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ ఆర్థిక సహాయంతో విద్యార్థిని విద్యార్థుల విద్యాభివృద్ధికి నగదు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సభాపతి, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు, శోభారాణి, చంద్రశేఖర్ నాయక్, కామేశ్వరి జయశ్రీ,, విజయలక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

## కూటమి ప్రభుత్వ హామీలు చూస్తే కోటలు దాటాయి అమలులో మాత్రం గడపలు దాటలేకపోతున్నాయి

### తల్లికి వందనం పథకం కాదు తల్లులను వంచన చేసిన పథకం పిఎస్‌యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం పట్టణంలోని వారి కార్యాలయం నందు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం పిఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మంజుల నరేంద్ర మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం కాస్త కోతల ప్రభుత్వంగా మారిందనీ తల్లికి వందనం అమలలో తేటతెల్లమైంది.కూటమి ప్రభుత్వ హామీలు చూస్తే కోటలు దాటాయి అమలులో మాత్రం గడపలు దాటలేకపోతున్నాయి.ఇది తల్లికి వందనం పథకం కాదు తల్లులను వంచన చేసిన పథకం నీకు 15 వేలు నీకు 15 వేలు నీకు 15 వేలు అంటూ నాడు ఎన్నికల ప్రచారంలో ఊదరగొట్టి నేడు 13వేలతో సరిపెట్టిన ఘనత చంద్రబాబు నాయుడుకే దక్కుతుంది. ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు జమ చేస్తానని చెప్పి తల్లులను వంచనకు గురి చేయడంలో వైకాపా,కూటమి ప్రభుత్వాలు దొందు దొందునే.కేంద్ర ప్రభుత్వం దేశంలోని పాఠశాలలో చదివే విద్యార్థులు సంఖ్యను యూడైస్ కోడ్ రూపంలో రాష్ట్రాల వారీగా పాఠశాల విద్యార్థుల సంఖ్యను అధికారికంగా మెయింటైన్ చేయడం జరుగుతుందని.అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యార్థుల సంఖ్య 87 లక్షల 41 వేల 885 అని వెబ్ సైట్ గణాంకాలు చెబుతున్నాయనీ కానీ రాష్ట్ర ప్రభుత్వం కేవలం 67 లక్షల 27 వేల 164 అని ప్రకటన చేసి వారికి కేవలం 8,745 కోట్ల రూపాయలను మాత్రమే విడుదల చేయడం దా ం ు ణ వ ు ని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటనకు కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న యూడైస్ కోడ్ చూపుతున్న అధికారిక లెక్కల ప్రకారం చూస్తే రాష్ట్రంలో ఇంకా 20 లక్షల 14 వేల 819 మంది విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం లెక్కల ప్రకారం 87 లక్షల 41 వేల 885 విద్యార్థులకు కేటాయించాల్సిన 13 లక్షల 112 వేల కోట్ల రూపాయలు విడుదల తమ తప్పును ఒప్పుకోవాలని.రా ష్ట్ర ప్రభుత్వ తప్పుడు లెక్కల వల్ల అర్హత ఉండి కూడా అర్హతను కోల్పోతున్న మిగిలిన 20 లక్షల 14 వేల 819 మంది విద్యార్థులకు తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాస్కర్,మునేంద్ర, సతీష్,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన , విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలి

### వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షుడు రామ్ లక్ష్మణ్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల అర్బన్



నేడు ఉదయం 9 గంటలకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన , విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో ఫీజు రీయింబర్స్మెంట్ , నిరుద్యోగ భృతి పై శాంతియుత ర్యాలీ విజయవంతం చేయాలని వైసిపి పులివెందుల నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు. రామ్ లక్ష్మణ్ రెడ్డి,విద్యార్థి విభాగం జిల్లా కోశాధికారి రాఘవేంద్ర రెడ్డి లు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు గురువారం విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేయడం జరిగిందన్నారు. ఎన్నికలకు ముందు నీకు 15వేలు నీకు 15వేలు మహిళలకు నీకు 18వేలు నీకు 18 వేలు అనీ ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి హామీ ఇచ్చి అందర్నీ మోసం చేశారన్నారు.నిరుద్యోగులకు కూడా నెలకు 3000 రూపాయలు ఇస్తానని నమ్మించి మోసం చేశార న్నారు అన్నారు. నేడు కడప కలెక్టరేట్ కార్యాలయానికి యువత , విద్యార్థులతో కలసి నిరసన కార్యక్రమం విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.నారా లోకేష్ యువగళం పేరుతో ఎక్కడ ఏ విధంగా హామీలిచ్చి మభ్యపెట్టారో అందరికి తెలుసు అన్నారు. వాలంటీర్ వ్యవస్థకు 10వేలు ఇస్తామని మోసం చేసారు అన్నారు. ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చకపోతే రానున్న రోజుల్లో మా ఉద్యమాలు ఉధృతం చేస్తాంఅని, తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కూటమి ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యువజన విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

## పశు సంవర్ధక రంగంలో వృద్ధి బేస్

ప్రజాభూమి, పులివెందుల(సింహాద్రిపురం)



పశు సంవర్ధక రంగంలో వృద్ధి బేస్ అని పులివెందు ల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ మారెడ్డి రవీంద్ర నాథ్ రెడ్డి (బిటెక్ రవి )అన్నారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక రంగంలో వృద్ధి బాటలో వార్షిక ప్రగతి 20 25 ఉప సంచాలకులు డాక్టర్ కే.మంగేశ్వర రావు ఆధ్వర్యంలో పులివెందుల డివిజన్ లో సాధించిన ప్రగతి గురించి గురువారం ఆయన నివాసానికి వెళ్లి పులివెందుల డివిజన్ లోసాధించిన ప్రగతి గురించి ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 50% పశు దాన,75% పశుగ్రాస విత్తనాలు,85% పశు భీమా, 75-90% మినీ గోకులాలు,100% పశు గ్రాసులు సాగు, 1962 అంబులెన్స్ గురించి ఆయనకు తెలియ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ సుబ్బరా యుడు , పారవెట్స్ సురేష్,బాలకృష్ణ,ఇమ్రాన్, నాగానాయక్,వలి , తదితరులుపాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం-కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై సంబరాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూర్తయిందని, కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ, అభివృద్ధి పథంలో ముందుకు వెళుతోందని, దీంతో ప్రజలు కూటమి ప్రభుత్వానికి బ్రహ్మరథం పడుతున్నారని టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప, మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ సీనియర్ నాయకులు గ్రీన్ పార్క్ నాగరాజులు పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా గురువారం కూటమి ప్రభుత్వ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి నాయకులు ఒకరికొకరు తినపించుకుని సంబరాలు జరుపుకున్నారు. కిరికెర మాజీ సర్పంచ్, రూరల్ కన్వీనర్ రాము ఆధ్వర్యంలో తూమకుంట చెక్ పోస్టు వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రమానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు తమ ప్రభుత్వం ఏడాది కాలంలో సాధించిన విజయాలను వివరించారు. ముఖ్యంగా ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో పెన్షన్లు రూ.4 వేలు చేసిందన్నారు. ఉచిత గ్యాస్ అందించడంతోపాటు ఊహకందని విధంగా తల్లికి వందనం పథకాన్ని విద్యార్థుల విద్యాభ్యాసాన్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమల్లోకి తీసుకువచ్చారని తెలిపారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. ప్రభుత్వ పథకాలు ప్రజల జీవితాల్లో గణనీయమైన మార్పును తీసుకువస్తున్నాయన్నారు. అదే విధంగా బాలయ్య ఆధ్వర్యంలో హిందూపురం నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి కోసం ఒక ప్రణాళికతో ముందుకు తీసుకెళుతున్నారని చెప్పారు. భవిష్యత్తులో కూడా ప్రజల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం హిందూపురం నియోజకవర్గ ప్రజల మద్దతును గెలుచుకుందని, తమ పాలనపై ప్రజలకు విశ్వాసం ఉండడంతో పార్టీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరక ఓటమి ఎరుగని కోటగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వెంకటేష్, నాయకులు నెట్టప్ప, ఆర్ఎంఎస్ షఫీవుల్లా, తిమ్మయ్య, అమర్నాథ్, శివశంకర్, కౌన్సిలర్ రాఘవేంద్ర, జనసేన నాయకులు ఆకుల ఉమేష్, నిమ్మకాయల రాము, బిజెపి ఆదర్శ్ కుమార్ తో పెద్ద ఎత్తున కూటమి నాయకులు పాల్గొన్నారు. రూరల్ మండలంలో జరిగిన కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ ఆశ్వర్థ నారాయణ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఆదినారాయణ, తూముకుంట సర్పంచ్ చెకిరప్ప, రూరల్ మండలం కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సుపరిపాలనపై టిడిపి నాయకుల సంబరాలు

ప్రజాభూమి, ముదిగుబ్బ



ముదిగుబ్బ మండల కేంద్రంలో టిడిపి నాయకులు ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం సంబరాలు నిర్వహించారు. ఎన్టీఆర్ కూడలిలో మొదట ఎన్టీఆర్ విగ్రహానికి పూజలు నిర్వహించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ నాయుడు 'సుపరిపాలన - స్వర్ణాంధ్ర' కేకు కోసి కార్యకర్తలకు తినిపించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి బాసినేని రమేష్ బాబు, మనోహర్, మహిళా నాయకురాలు రాధమ్మ, నరసింహులు, తుమ్మల సూరి మాట్లాడుతూ... ఈరోజు సైకో జగన్మోహన్ రెడ్డిని తరిమి కొట్టిన రోజు... కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రోజుని... ప్రజలందరూ సంతోషం వెలిబుచ్చుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేర్చడం జరుగుతుందన్నారు. ఇప్పటికే దీపం పథకం తో మూడు సిలిండర్ల పంపిణీ జరుగుతోందని, ఉచిత ఇసుక విధానం అమలవుతోందని, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, కాపు సోదరులకు సబ్సిడీ రుణాలు అందివ్వడం జరుగుతుందన్నారు. తీవ్ర వర్షాభావంతో వర్షం పైనే పంటలు సాగుకు ఆధారపడ్డ రాయలసీమ రైతులకు గత ఐదు సంవత్సరాల నుండి సబ్సిడీ డ్రిప్పు, తుంపెర సేద్య వ్యవసాయ పరికరాలు ఇవ్వలేదన్నారు. కూటమి ప్రభుత్వం రాగానే సబ్సిడీతో డ్రిప్పు పరికరాలతో పాటు స్ప్రింక్లర్లు, వ్యవసాయ పనిముట్లైన పవర్ ట్రిల్లర్, గుంటక, విత్తనగొర్రు, రోటావేటర్ అందివ్వడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం పేరుతో ఎగతాళి చేస్తున్న నోళ్లు మూయిస్తూ ఒకటి నుండి ఇంటర్ వరకు చదువుతున్న పిల్లలందరికీ నేడు తల్లికి వందనం అందివ్వడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆగస్టు లోపు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు అశ్వర్థరెడ్డి, కూచు సోము, కొలసాని చంద్ర, గోనుగుంట్ల రామాంజనేయులు, గోర్తి నంద, ఆనంద్, చరణ్, జానీ, శేఖర్, తుమ్మల శీన, మల్లెల నారాయణస్వామి, డీలర్ అశోక్, పోడరాళ్లపల్లి వెంకటనారాయణ పాల్గొన్నారు.

## లేపాక్షి పిహెచ్సిలో గర్భవతులకు అన్నదానం.

### ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమా నందన్.

ప్రజాభూమి, లేపాక్షి:



లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం గర్భవతులకు లేపాక్షి ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమా నందన్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లేపాక్షి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వెంకట చిరంజీవి ఆధ్వర్యంలో 60 మంది గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వారికి తగిన సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం 60 మంది గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రమామణి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీవితకాలం గర్భవతులకు పౌష్టికాహారాన్ని అందజేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ సుబ్రమణ్యం, సిహెచ్ఓ సీతా మహాలక్ష్మి, పీహెచ్ ఎన్ భాగ్యలక్ష్మి, ఆరోగ్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677